


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 11 జూలై 2025 14 పేజీలు


## మౌలిక సదుపాయాలు,
# అభివృద్ధి పనుల వేగం పెంచాలి

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లాలో వివిధ ప్రభుత్వ భవనాల నిర్మాణం, మరమ్మతులు, పాఠశాలలు, అంగన్వాడీల్లో మౌలిక సదుపాయాల కల్పన తదితర పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ భవనాల నిర్మాణం, మర మ్మతులు, మౌలిక సదుపాయాల కల్పనపై ఇంజనీరింగ్, జిల్లా అధికా రులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా పరిషత్, ఉపాధి హామీ, పంచాయతీ రాజ్ తదితర శాఖ ద్వారా వివిధ ప్రభుత్వ భవనాల నిర్మాణం, మరమ్మతులకు మంజూరైన పనులు ఆగస్టులోగా పూర్తి చేయాలని అన్నారు. ఇంకా గ్రౌండింగ్ పూర్తికాని పనులకు సంబంధించి రెవిన్యూ, ఇంజనీరింగ్ పంచాయతీరాజ్ అధికారులు సమన్వయంతో నూరు శాతం గ్రౌండింగ్ పూర్తిచేయాలని (మిగతా 2లో)

## ఆషాఢమాసం..
# గోరింటాకు సంబురం..

- మైదాకు కోసం.. మగువల పోటా పోటీ
- ఆడ పిల్లల చేతికి అందాన్నిచ్చే ఆషాఢం
- ప్రకృతి తెచ్చిన సౌందర్యంగా గుర్తింపు




**సూర్య శాల్వ శ్రీరాంపూర్** 8లో

## వైభవంగా
# శాఖంబరీ ఉత్సవాలు

- అమ్మవారికి 54 రకాల కూరగాయలతో అలంకరణ
- వ్యాస మునికి ప్రత్యేక అభిషేకం

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ నగునూర్‌లోని శ్రీ దుర్గాభవానీ ఆలయంలో జరుగుతున్న శాఖంబరీఉత్సవాలలో భాగంగా చివరి రోజైన గురువారం 54 రకాల కూరగాయల మాలల అలంకరణలో దుర్గాభవానీ అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. వ్యాస పూర్ణిమ సందర్భంగా ఆలయ ధర్మాధికారి వేదపండితులు పురాణం (మిగతా 2లో)








## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు
# యువకుల దుర్మరణం



**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం రేణుకుంట గ్రామంలో గురువారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు.తిమ్మాపూర్ మండలం చీమలకుంటపల్లి గ్రామంకు చెందిన బామండ్ల నరేష్, బెజ్జంకి మండల కేంద్రానికి చెందిన కోడూరి భానుప్రసాద్ అనే ఇద్దరు యువకులు పని నిమిత్తం కరీంనగర్ జిల్లా కేంద్రముకు వెళ్లి తిరిగి వస్తుండగా రేణుకుంట గ్రామంలో రాజీవ్ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ప్రమాద స్థలంలో మృతి చెందారు .విషయం తెలిసిన పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎల్ఎండి కాలనీ ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.




# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

## - గంగిపల్లి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**సూర్య - మానకొండూర్ :**



మానకొండూర్ మండల వ్యాప్తంగా సాయిబాబా ఆలయాల్లో గురు పౌర్ణమి వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. గురువారం గురు పౌర్ణమిని పురస్కరించుకొని మండలంలోని గంగిపల్లి గ్రామంలోని షిర్డి సాయిబాబా ఆలయంలో మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ఉదయం ఐదు గంటలకు కాగడ హారతి, పంచామృతాభిషేకం, సాయిబాబకు మంగళ స్నానం, అలంకరణ నిర్వహించారు. మధ్యాహ్నం మహా మంగళహారతి, అన్నదానం నిర్వహించారు. ఎమ్మెల్యే సత్యనారాయణకు గురు పౌర్ణమిని పురస్కరించుకొని ఆలయ అర్చకులు ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీఒక్కరు గురువులు చెప్పిన మాటలు విని సన్మార్గంలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ మర్రి ఓదెలు, రామిడి తిరుమల్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి, ఆలయ ధర్మకర్త వాల అంజిత్ రావు, నాయకులు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, గుడాల మహేందర్, చలిగంటి సంపత్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, ద్యావ శ్రీనివాసరెడ్డి, మాశం రామకృష్ణ మడుపు ప్రేమ్ కుమార్, ముక్కెర సతీష్, రావుల రవి, చిరంజీవి, కనకం కుమార్, బాకారపు రమేష్, పిట్టల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

# మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనుల వేగం పెంచాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. పాఠశాలల్లో టాయిలెట్స్, ప్రహరీ గోడ, కిచెన్ షెడ్ నిర్మాణం వంటి పనులు, పీఎంశ్రీలో ఎంపికైన పాఠశాలల్లో అభివృద్ధి పనులు త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాల అభివృద్ధి పనుల కోసం వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలోని వివిధ పాఠశాలల్లో మంజూరైన సైన్స్ ల్యాబ్ గదులు, కంప్యూటర్ గదులు అదనపు తరగతి గదుల నిర్మాణంపై దృష్టి పెట్టాలని తెలిపారు. కరీంనగర్ ప్రభుత్వ వైద్య కళాశాల హాస్టల్ బ్లాక్ త్వరగా పూర్తి చేసేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ భవనాల్లోకి మార్చిన 73 అంగన్వాడీ కేంద్రాలకు మరమ్మతులు అవసరమని, ఈ పనులను నెలాఖరు లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సంబంధిత శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ మౌలిక వసతులు, అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాస్ ఇంజనీరింగ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## రచయిత పుల్లాచారి కథ సంపుటి ఆవిష్కరణ

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ కథ, నాటక రచయిత రావుల పుల్లాచారి రచించిన గుప్పెడు గంధం (కథా సంపుటి) ని గురువారం హైదరాబాద్ లో తెలంగాణ ప్రభుత్వ సాంస్కృతిక మాజీ సలహాదారు డాక్టర్ కెవి రమణాచారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జరిగే పలు సంఘటనలు కథ వస్తువులుగా పుల్లాచారి రచనల్లో దర్శనమిస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల పరిస్థితులను మానవ సంబంధాలపై ఆయన రచనలు ఉంటాయని అన్నారు. ఎన్నో నాటకాలు కథలు రాసి పలు అవార్డులు పొందిన పుల్లాచారి మరిన్ని మంచి మంచి పుస్తకాలు రచించాలని ఆయన అభిలాషించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ డిఎస్ఎన్ మూర్తి, కాళోజి పురస్కార గ్రహీత, పద్మ విభూషణ్, డాక్టర్ అమ్మంగి వేణుగోపాల్, ద్రావిడ విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ పులికొండ సుబ్బాచారి, డాక్టర్ వేములవాడ మదన్ మోహనాచార్య, ప్రొఫెసర్ జయశంకర్ ఉత్సవ కమిటీ కన్వీనర్ ఎం. దయానంద చారి, రిటైర్డ్ పోలీస్ అధికారి పెద్దూరు వెంకట దాసు తదితరులు పాల్గొన్నారు.

## యువ్ టివి అధినేత దాతృత్వం

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రానికి చెందిన దేవరకొండ ఈశ్వరయ్య అనారోగ్య కారణంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులు భార్య ఈశ్వరమ్మ, కుమారుడు విజయ్ ల ఆర్థిక పరిస్థితి ని యువ్ టివి అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి తన అనుచరుల ద్వారా విషయం తెలుసుకుని వెంటనే స్పందించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రూ. 5,000 లను ఆర్థిక సహాయంగా అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వీణవంక మాజీ జడ్పిటిసి దాసారపు ప్రభాకర్, వెన్నంపల్లి నారాయణ, అమృత ప్రభాకర్, సమీండ్ల చిట్టి, తాళ్లపెల్లి కుమారస్వామి, తొట్ల రాకేష్, సిరిగిరి రాజశేఖర్, పస్తం కుమార్, సలీమ్, దేవరకొండ ఆదిమూర్తి, రవీందర్, రాంపెల్లి రాములు, సదానందం, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ అధ్యాపకులు సాయి చరణ్ కు డాక్టరేట్

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చరిత్ర అధ్యాపకులుగా పని చేస్తున్న వడ్డేపల్లి సాయిచరణ్ కు కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ లభించింది. చరిత్ర పట్ల మక్కువతో ఆయన కాకతీయ యూనివర్సిటీ లోని ప్రొఫెసర్ తాళ్ళపెల్లి మనోహర్ ఆధ్వర్యంలో మెడికల్, హెల్త్ సర్వీస్ ఇన్ హైదరాబాద్ స్టేట్ 1853 టూ 1948 అనే అంశం పై ఆయన చేసిన పరిశోధనకు కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. కాగా సాయి చరణ్ కు డాక్టర్ రావడం పట్ల గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి. ఆంజనేయ రావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు తులసిదాస్, బండి రాజశేఖర్, వనమాల, మురళి, విజయేందర్ రెడ్డి తదితరులు అభినందించారు.

## వైభవంగా శాఖంబరీ ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

మహేశ్వర శర్మ వ్యాస మునీకి ఫలపంచామృతాభిషేకం, విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారికి పల్లకి సేవ. సహస్రదీపాలంకరణ, ఉయ్యాల సేవలు, ప్రత్యేక పూజలు చేసారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగళ లక్ష్మన్, ఆలయ కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## కరీంనగర్ రీజియన్ డిపో మేనేజర్లతో సమీక్షా సమావేశం

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ బస్ స్టేషన్‌లోని సమావేశ మందిరంలో రీజనల్ ఆఫీస్ ఆధ్వర్యంలో డిప్యూటీ రీజనల్ మేనేజర్లు ఎస్. భూపతిరెడ్డి (ఆపరేషన్స్), పి. మల్లేశం (మెకానికల్) నేతృత్వంలో గోదావరిఖని నుంచి వేములవాడ వరకు 11 డిపో మేనేజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. 2025%-%26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో డిపోల పనితీరు, ప్యాకేజి టూర్లు, ప్రమాద నివారణ, వర్షాకాల జాగ్రత్తలు తదితర అంశాలపై చర్చించారు. ప్రయాణీకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగినన్ని బస్సులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

## బిజెపి ఆధ్వర్యంలో గురువులకు సన్మానం

**సూర్య, హుజురాబాద్:**

గురుపౌర్ణమి పండుగను పురస్కరించుకొని గురువారం హుజురాబాద్ పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో పలువురు గురువులను సన్మానించారు. గురు పూర్ణిమ సందర్భంగా వేద పండితులని, పలువురు ప్రిన్సిపాల్ లను, ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి వారి ఆశీర్వచనాలను తీసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రపంచంలో తల్లిదండ్రుల తర్వాత మనను మనిషిగా మార్చి తీర్చిదిద్దిన వ్యక్తులు గురువులని అన్నారు. మనకు జ్ఞానాన్ని బోధించిన గురువును మర్చిపోతే తల్లిని మర్చిపోయినట్లేనని అన్నారు. గురువుల ఆశీస్సులతో గొప్పవారిగా మనం మారుతామని అన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ వేద పండితులు దత్తాత్రేయ శర్మ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా దేవి, ఆంజనేయరావు, బి. తిరుమల, బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, మాజీ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ పైళ్ల వెంకటరెడ్డి, నల్ల సుమన్, నాయకులు యాంసాని శశిధర్, నరాల రాజశేఖర్, అంకతి వాసు, పోతుల సంజీవ్, బొరగాల సారయ్య, ఒడ్నాల చంద్రిక, కొలిపాక వెంకటేష్, రాజేష్ కన్న, బెజ్జంకి రాజేందర్, గంధం సంతోష్, పర్లం రాము, విజయ్, తూర్పాటి సునీల్, పర్లం అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## అంగన్ వాడి సెంటర్ ను సందర్శించిన గ్లోబల్ సెంటర్ ఫర్ డెవలప్ మెంట్ చైల్డ్ టీం సభ్యులు

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామంలో గల అంగన్ వాడి సెంటర్ ను గురువారం గ్లోబల్ సెంటర్ ఫర్ డెవలప్ మెంట్ ఆఫ్ ది చైల్డ్ టీం సభ్యులు సందర్శించారు. అంగన్ వాడి సెంటర్ లను అధ్యయనం చేసే ఉద్దేశంతో జగ్గయ్యపల్లె గ్రామంలోని అంగన్ వాడి సెంటర్ ని సందర్శించడం జరిగిందని వారు తెలిపారు. చైల్డ్ టీం సభ్యులు పిల్లల యొక్క రోజువారి కార్యక్రమాలు, అంగన్ వాడి టీచర్ బాలింతలకి, అంగన్ వాడి పిల్లలకి చెప్పే కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు పిల్లలకి, వారి యొక్క తల్లులకి బాలింతలకి ఇచ్చే శిక్షణ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అంగన్ వాడి పిల్లలు, తల్లులు ఇచ్చిన సమాచార సూచనలు తెలుసుకొని రానున్న రోజులలో అంగన్ వాడి సెంటర్లలో అనేక కార్యక్రమాలు చేపడతామని, అంగన్ వాడి టీచర్ కు, తల్లులకు సలహాలు, సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ సెంటర్ ఫర్ డెవలప్ మెంట్ ఆఫ్ ది చైల్డ్ టీం మెంబర్లు, అంగన్ వాడి సిడిపిఓ సుగుణ, అంగన్ వాడి సూపర్ వైజర్ శిరీష, ప్రీ స్కూల్ నితిన్, అంగన్ వాడి కార్యకర్త సోమ సంధ్యారాణి, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతి ఆలయంలో ఘనంగా పౌర్ణమి వేడుకలు

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం 6 గం లకు జ్ఞాన సరస్వతి అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించి ఆశీర్వచనాలను అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి, శ్రీ భాష్యం నవీన్ కుమార్లు భక్తులకు పూజలు, ఆశీర్వచనాలను అందజేశారు. అనంతరం అమ్మవారి పల్లకి సేవ నిర్వహించగా అశేష భక్త జనం పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 11 జూలై 2025 3


# ఘనంగా లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**- నూతన కార్యవర్గంకు ఘన సన్మానం**

**సూర్య, వేములవాడ**



వేములవాడ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం గురువారం నిర్వహించారు. క్లబ్ గవర్నర్ బూర బద్రేశం విచ్చేయగా, వారి ఆధ్వర్యంలో వేములవాడ లైన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన చీకోటి సంతోష్ కుమార్, జనరల్ సెక్రెటరీగా బచ్చు వంశీకృష్ణ, ట్రెజరర్ కోయిలేని ప్రవీణ్ లు ప్రమాణ స్వీకారం చేశారు. వారు మాట్లాడుతూ వేములవాడ లైన్స్ క్లబ్ లో బడుగు బలహీన వర్గాల ప్రజలకు కంటి పరీక్షలు, ఆపరేషన్లు, వివిధ ప్రభుత్వ పాఠశాలలో మంచినీటి సౌకర్యం, పిల్లలకు డ్రెస్సులు, అన్నదాన కార్యక్రమాలు లయన్ క్లబ్ ద్వారా చేయడం జరిగిందన్నారు. వేములవాడ లైన్స్ క్లబ్ నాలుగు గుంటలలో బిల్డింగ్ పెండింగ్లో ఉన్నందున, అట్టి బిల్డింగ్ పూర్తి చేయాలని ఇది బిల్డింగ్ పూర్తి చేయడానికి కావాల్సిన నిధులకు వేములవాడ లయన్స్ సభ్యులు ముందుకు వచ్చారు. ఈ ఏడాది లోగా లయన్స్ క్లబ్ బిల్డింగును పూర్తి చేస్తామని ఆర్సి రాపెల్లి శ్రీధర్ తెలిపారు. తదనంతరం టౌన్ లైన్స్ క్లబ్ మిత్రులు నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన సభ్యులందరికీ శాలువాలతో సన్మానం చేశారు. 17 సంవత్సరాలు నుండి సేవలందిస్తున్న లయన్ మిత్రులకు మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ గవర్నర్ బూర బద్రేశం, సింగిరెడ్డి వాసుదేవ రెడ్డి, గాలిపల్లి వెంకటి, రాపల్లి శ్రీధర్, ఎం జె ఎఫ్ గోయికాడ శ్రీనివాస్, ఎంజీఎఫ్ తీగల వెంకటేశ్వర రావు, మాజీ లయన్ స్రాప్ అధ్యక్షులు కటకం శ్రీనివాస్, బాశెట్టి శ్రీనివాస్, వరాల వెంకటేశం, వేములవాడ రాజన్న లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొలిపాక నరసయ్య, శ్రీనివాస్, శేఖర్ రవి, క్లబ్ మిత్రులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

**- రాజన్న సిరిసిల్ల జిల్లా టీచర్స్ ఫెడరేషన్**

**సూర్య.ఇల్లంతకుంట.**



ఫెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా టీచర్స్ ఫెడరేషన్ కోరింది.గురువారం ఇల్లంతకుంట మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ గత కొన్ని ఏళ్ళుగా ఉద్యోగ ఉపాధ్యాయుల జిపిఎఫ్ ఫైనల్, ఫార్ట్ ఫైనల్, సరెండర్ లీవుల బిల్లులు, పదోన్నతులు పొందిన ఉపాధ్యాయుల పెండింగ్ ఏరియర్స్ బిల్లులు పెండింగ్లో ఉన్నాయన్నారు. చాలా మంది ఉపాధ్యాయులు పిల్లల పెళ్లిళ్ల కొరకు, సొంత ఇంటి నిర్మాణం కోసం జిపిఎఫ్ పార్ట్ ఫైనల్ జల్లులు క్లైమ్ చేసుకున్నారన్నారు. గత రెండు ఏళ్ళు గడుస్తున్న నేటికీ బిల్లులు ప్రభుత్వం విడుదల చేయక పోవడం బాధాకర మన్నారు. పెండింగ్ లో ఉన్న మూడు డి ఏ లను కూడా ప్రభుత్వం విడుదల చేయాలనీ కోరారు. ఈ విద్యా సంవత్సరం ఉపాధ్యాయులు బడిబాట నిర్వహించడం ద్వారా ప్రైవేటు పాఠశాలలలోని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో గణనీయంగా చేర్పించి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సంఖ్య పెంచడం అభినందనీయమన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలకు ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుని ఒక ప్రధానోపాధ్యాయున్ని నియమించాలన్నారు. అదేవిధంగా అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రెంటాల రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్న గారి నారాయణ, మండల అధ్యక్షులు పచ్చిమట్ల అనిల్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి వెల్ది కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రేపాక లో అధికవడ్డీ వ్యాపారుల ఇండ్లపై పోలీసుల మెరుపు దాడి

**సూర్య. ఇల్లంతకుంట**




మండలంలోని రేపాక గ్రామంలోని ఓ వ్యాపారి అధికవడ్డీ ఇస్తిన్నట్లు సమాచారం మేరకు ఇల్లంతకుంట ఎస్సైలు సిరిసిల్ల అశోక్,శ్రీనివాస్ రావు ల ఆధ్వర్యంలో పోలీసులు మెరుపుదాడి చేశారు. జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే ఆదేశాల మేరకు గురువారం రేపాక ఏతాళ్ళల్లపల్లే కు చెందిన గొర్ల రాములు అనే వ్యాపారి యజమాని ఇంటిపై వడ్డీ పత్రాలు, కుదపెట్టిన ద్విచక్ర వాహనాలు, భూమి పాస్ బుక్ లు, ప్రామీసరి నోట్ లను స్వాదీనం చేసుకున్నట్లు ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక వడ్డీల వ్యాపారం చేస్తే, ఇచ్చినట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, వారి పేర్లను గొప్యంగా వుంటాయని తెలిపారు.ఎస్సై శ్రీనివాస్ రావు, పోలీస్ కానిస్టేబుళ్లు వున్నారు.

## గురు పూర్ణిమ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**- సాయి బాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు**

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణం లోని మార్కండేయ నగర్, తిప్పాపూర్, వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేటలో గల శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్సాయి బాబా స్వామి వారిని దర్శించుకున్నారు.ఆలయ కమిటీ సభ్యులు,అర్చకులు పూర్ణ కుంభంతో విప్ ఆది శ్రీనివాస్ కు ఘన స్వాగతం పలికారు. స్వామి వారికి అభిషేకం నిర్వహించి స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారు మాట్లాడుతూ గురుపౌర్ణమి పర్వదినం సందర్భంగా గురువులను పూజిస్తూ వారిని గౌరవించుకోవడం జరుగుతుందని తెలిపారు.మన సనాతన ధర్మాన్ని కాపాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవడం మన అందరి బాధ్యతఅని అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు స్వామి వారి సన్నిధికి వచ్చె భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని ఏర్పట్లూ చేసినందుకు వారిని అభినందించారు.ప్రజలందరికీ గురు పూర్ణిమ శుభకాంక్షలు తెలిపారు. స్వామి వారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలంటూ వేడుకొన్నారు.

## రాజన్నపేటలో కళాజాత ప్రదర్శన

**- ప్రభుత్వ పథకాలపై అవగాహన**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామంలో ప్రభుత్వ పథకాలపై కళాకారులు గురువారం కళాజాత ప్రదర్శన నిర్వహించారు. గౌతమి, వెన్నెల విఓలలోని స్వయం సహాయక సభ్యులు, గ్రామస్థులకు ప్రభుత్వం మహిళల కోసం చేస్తున్న పథకాలను కళాజాత ప్రదర్శన కళాకారుల ద్వారా అవగాహనా కల్పించారు. ఇందిరా మహిళా శక్తి సంబురాలలో బ్యాంక్ లింకేజీ, స్త్రీనిది, కొత్త సంఘాల ఏర్పాటు, లోన్ భీమా, ప్రమాద బీమా, వడ్డీలేని రుణలు,సంఘాల, విఓల సమావేశాలు నిర్వహించుకోవడం, స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ, ఎంటర్ప్రైసెస్, మార్కెటింగ్, డైరీ, ఆర్టీసీ బస్సు, పెట్రోల్ బ్యాంక్, జెండర్, డిజిటల్ లావాదేవీలు, ఆర్థిక అక్షరాష్యత వంటివి పాటల రూపంలో అవగాహనా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎపియం మల్లేశం, సీసీలు నాయక్, దేవేందర్, నాగరాజు, సుధాకర్, రమణ, యం.పద్మ, బి.పద్మ విఓఏలు పద్మ, మంగ, గౌతమీ, విఓ, మౌనిక, వెన్నెల, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా కేకే జన్మదిన వేడుకలు

**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద సిరిసిల్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్ స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కేకే కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేకే మహేందర్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నామని హమీద్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొమిరి శెట్టి తిరుపతి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి ఏఎంసి డైరెక్టర్ ఎడబోయిన ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ పరుశరాములు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రహీంఖాన్ పేట లో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ బృందం సందర్శన

**సూర్య. ఇల్లంతకుంట.**

మండలంలోని రహీంఖాన్ పేట గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ అధికారుల బృందం గురువారం పర్యటించింది. గ్రామంలోని పారిశుద్ధ్యం కంపోస్ట్ షెడ్, అంగన్వాడి సెంటర్ హెల్త్ సెంటర్ మోడల్ స్కూల్ ను,14 గృహాలు సందర్శించి, పరిశీలించి గ్రామ పారిశుధ్యం ను చూసి బృందం సంతృప్తి వ్యక్తం చేసినట్లు, గ్రామాల్లో ప్రజలకు పారిశుద్యం పై అవగాహన కల్పించాలని సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శశికళ, ఎపిఓ చంద్రయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు చెల్మెడ, ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శ



**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణానికి చెందిన నాయకులు నేరెళ్ల పండు తండ్రి నేరెళ్ల పురుషోత్తమ చారి ఇటీవల మృతిచెందగా, అలాగే పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు గుమ్మడి శ్రీనివాస్ తల్లి గుమ్మడి అనసూర్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డిలు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్ లు నరాల శేఖర్, గోలి మహేష్, నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, జోగిని శంకర్, ముద్రకోల వెంకన్న, నాయకులు నరాల దేవేందర్, కృపాల్, దేవరాజు, సుంకపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయము వద్ద మొక్కలు నాటిన నాయకులు

**.సూర్య బోయినపల్లి**



మండలం తడగొండలో గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ దత్తసాయి బాబా ఆలయ ఆవరణలో మొక్కలు నాటరు.ఈ కార్యక్రమములో ఆలయ చైర్మన్ ఉకంటి కనుకరెడ్డి ,మాజీ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్ ,మాజీ ఉపసర్పంచ్ కాసారపు శ్రీధర్ గౌడ్, ఎర్ర రవి, వేముల సత్యం, గోగురి దామోదర్ రెడ్డి, నరేష్ ,హరిత సేన సభ్యులు కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

జగిత్యాల

శుక్రవారం 11 జూలై 2025



# నూతన నిర్మాణాలపై వార్డు అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలి

**- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



నూతన నిర్మాణాలపై వార్డు అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఆదేశించారు. గురువారం జగిత్యాల పట్టణ పురపాలక సంఘంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ బి ఎస్ లత ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై జగిత్యాల పట్టణ అభివృద్ధి పనుల పై సమీక్ష చేశారు. జగిత్యాల పట్టణంలో 140 కోట్లతో అభివృద్ధి చేయనున్న పనులపై సమీక్ష నిర్వహించారు. జగిత్యాల పట్టణానికి మంజూరైన 50 కోట్లు,విలీన ప్రాంతాలకు మంజూరు ఆయన 20 కోట్లు, ఇన్ఫ్రాస్ట్రక్చర్, వాటర్ కు మంజరైన 32 కోట్లు,అమృత్ స్కీమ్ 38 కోట్లు,జనరల్ ఫండ్,15 ఫైనాన్స్, స్టాంప్ డ్యూటీ ఇతర నిధులు తో చేపట్టాల్సిన పనులపై చర్చించారు. అర్బన్ హౌసింగ్ కాలని డబల్ బెడ్ రూం,ఇందిరమ్మ కాలనీలో చేపట్టాల్సిన మౌలిక సదుపాయాలు, కరెంట్ పోల్స్,ట్రాన్స్ ఫార్మర్,వీధి దీపాలు ఏర్పాటు అంచనాలు రూపొందించడం. పట్టణం లో నూతనంగా మంజురైన రోడ్ల విషయం లో డ్రైనేజీ,పైప్ లైన్ ల విషయం లో ముందస్తు చర్యలు తీసుకోవాలని,రోడ్డు వేసిన తర్వాతా మళ్ళీ తవ్వడం వంటివి పునరావృతం కాకుండా చూడాలి.ప్రజా ధనాన్ని వృధా కాకుండా చూడాలి. వర్షా కాలం దృష్ట్యా పట్టణంలో దోమల నివారణ చర్యలు, ఫ్యాగింగ్,ఆయిల్ బాల్స్, గుంతలు పూడ్చడం చేయాలి. పట్టణ పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాలని,తడి పొడి చెత్త సేకరణ పై అర్ పి లతో కలిసి వార్డు అధికారులు అవగాహన, కర పత్రాల పంపిణీ చేయటం చేయాలి. రెవెన్యూ, శానిటరీ విభాగం చిత్త శుద్ధితో పనిచేయాలి. రెవెన్యూ విభాగంలో అవసరమైతే వార్డు ఆఫీసర్ లను వాడుకోవాలి. వార్డు ఆఫీసర్ లు ఉండడానికి ఒక కార్యాలయం అవసరం ఆ విధంగా చర్యలు తీసుకోవాలీ అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, ఏఈలు శరన్, అనిల్, రెవెన్యూ, ఇంజనీర్ అధికారులు,శానిటరీ విభాగం, వార్డు ఆఫీసర్ లు, అర్ పి లు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**సూర్య కోరుట్ల రూరల్**



బీఆర్ఎస్ నాయకుడు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వివిధ కార్యక్ర మాల్లో భాగం గా కోరుట్ల కి విచ్చే సిన సందర్భంగా మర్యాద పూర్వకంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి వన తరపున అంజయ్య దపూర్వకంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు మాజీ సర్పంచ్ అంజయ్య వివిధ కార్యక్రమాల్లో భాగంగా. నియోజకవర్గానికి విచ్చేసినటువంటి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారిని. తెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి మన తలుపులు అంజయ్య తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బాబురావు పెద్దాపూర్ మాజీ సర్పంచ్ రవి. కోరుట్ల పట్టణానికి చెందిన చిత్తారి ఆనంద్. సంఘం మాజీ సర్పంచ్ నరసయ్య. పొట్ట. మురళి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు అని తెలియజేశారు.

## నిరుపేదలకు ఉచితంగా దహన సంస్కారాలు చేయాలి

**-మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించిన భారత్ సురక్ష సమితి నాయకులు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణంలోని నిరుపేద కుటుంబాల లో మరణించిన వారికి జగిత్యా ల పురపాలక సంఘం ద్వారా ఉచిత దహన సంస్కారాలు నిర్వహించాలని కమిషనర్ స్పందనను భారత్ సురక్ష సమితి నాయకలు గురువారం కలిసి వినతి పత్రాన్ని అందజే శారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జగిత్యాల పట్టణం లో చాలామంది నిరుపేద కుటుంబాలకు చెందిన కుటుంబాలలో ఎవరైనా మరణిస్తే స్థానిక స్మశాన వాటికలలో దహన సంస్కారాల నిర్వహణ చాలా ఖర్చుతో కూడుకుంటుంది అన్నారు. స్మశానాలను నిర్వహించే వ్యక్తులు కట్టెలు, ఇతర సామాగ్రి కోసం సుమారు 10వేల నుండి 15వేల వరకు డిమాండ్ చేస్తుండడంతో నిరుపేదలు ఆ ఆర్థిక భారాన్ని మోయలేక మాన సిక వేదనకు గురవుతూ ఎన్నోఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని స్మశానాల నిర్వహణ మున్సిపల్ వారికి అప్పగించి నిరుపేదలకు ఉచితంగా దహన సంస్కారాలు చేసే ఏర్పాటు చేయవలసిం దిగా కోరారు. కరీంనగర్ కార్పొరేషన్ లో ఒక్క రూపాయికే దహన సంస్కా రాలు నిర్వహించే పథకం అమలులో ఉన్నందున అలాంటి పథకాన్ని జగిత్యాల లో అమలు చేసి నిరుపేదలకు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసిఎస్ రాజు, పుప్పాల సత్యనారాయణ, అక్కినపెల్లి కాశీనాదం, చిట్ల గంగాధర్, మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి,సింగం గంగాధర్, వేముల పోచమల్లు, నారేందుల శ్రీనివాస్, ఎడమల వెంకట్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, వీరన్న, బొందుకురి శ్రీనివాస్, కొత్తాకొండ బలన్న తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటి సీటు సాధించిన విద్యార్థినికి ఘన సన్మానం


**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని మూటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఏనుగు రుచిత 10వ తరగతి ఫలితాల్లో మంచి ప్రతిభను చూపి ట్రిపుల్ ఐటీ బాసర లో సీటు సాధించిన విద్యార్థిని ఏనుగు రుచిత ను,ఆమె తండ్రిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాని ఉపాధ్యాయులు,విద్యార్థులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహిత రుచిత మాట్లాడుతూ నాకు సీటు రావడం లో ప్రధానోపాధ్యాయులు రాజు,ఇతర ఉపాధ్యాయులు సహకారం మరువలేను అని అన్నారు.అంతే కాకుండా తన వెన్నుతట్టి ప్రోత్సహించిన తల్లిదండ్రులు లకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాజు నాయక్ మాట్లాడుతూ ట్రిపుల్ ఐటీ సాధించిన కుమారి రుచితకు అభినందనలు తెలుపుతూ,విద్యార్థులందరు ఇలాంటి విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకోవాలని,మన స్థాయిని, స్థానాన్ని మార్చేది విద్య మాత్రమేనని,విద్యార్థులు లందరు చదువు పట్ల ఆసక్తిని పెంచుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత,చందు, రాజకిరణ్, జాన్,అంజూమ్ బేగం, ప్రియాంక,శేఖర్,ఆఫీస్ సభర్డినేట్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా దేవాలయంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలోని సాయిబాబా దేవాలయంలో సాయప్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా సాయిబాబా దేవాలయంలో ట్రస్ట్ చైర్మన్ చెన్నమనేని నివేదిత కృష్ణారావు చేతుల మీదుగా ప్రత్యేక పూజలు, అర్చనలు,అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు, అన్నదానం పంపిణీ చేశారు.వివిధ గ్రామాల నుండి వందలాది మంది భక్తులు ఈ వేడుకలకు హాజరై,మొక్కలు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో సాయప్పా ట్రస్ట్ వైస్ చైర్మన్ హిమవంత రావు,అర్చకులు శివ శంకర్ శర్మ బృందం, సభ్యులు భరత్ రెడ్డి,మహిపాల్ రెడ్డి, అనుపురం చిన్న లింబాద్రి గౌడ్, పుటకం రాజారెడ్డి, మాజీ సర్పంచ్లు సామల్ల లావణ్య వేణు,నీరటి శ్రీనివాస్, మరిపెల్లి నారాయణ గౌడ్,గ్రామ నాయకులు కొల్లూరు వేణు,నేరెళ్ల లక్ష్మయ్య,చంద్రకంటి రవీందర్, సుర కంటి నాగిరెడ్డి,కటిక రాజేశం,సామల మధు, రాయికల్ మహిళా సేవా సమితి సభ్యులు, యువకులు, మహిళలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ పై అవగాహన సదస్సు


**సూర్య పెగడపల్లి**



మండలం కేంద్రంలో ఉద్యాన శాఖ లోహియా ఎడిబుల్ ఆయిల్స్ ( గోల్డ్ డ్రాప్) ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపైన వ్యాన్ క్యాంపెన్ గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయిల్ పామ్ క్లస్టర్ అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగువలన అధిక లాభాలతో ఆర్థిక భద్రత, మెరుగైన సామాజిక స్థితి ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా మొక్కలకు 90%, డ్రిప్ కు 80-90% రాయితీలు మరియు ఎకరానికి 4200 రూ" పెట్టుబడి సహాయం అందిస్తుందన్నారు. ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం కోసం బుగ్గారం మండలం యశ్వంత్రావుపేటలో వచ్చే సెప్టెంబర్ 4 వ తేదీన భూమి పూజ కార్యక్రమం చేస్తున్నామని, ఆసక్తిగల రైతులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అనంతరం ఆయిల్ పామ్ సాగు చేసిన రైతులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘ సీఈఓ తడకమల్ల గోపాల్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ సాంసన్, ఆయిల్ పామ్ రైతులు కాటం వేణుగోపాల్ రెడ్డి, బొమ్మెన దయాకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐబియస్.యస్ పట్టణ అధ్యక్షులుగా రాకేష్ నాయక్

**సూర్య,రాయికల్**



అల్ ఇండియా బంజారా సేవ సంఘ్ రాయికల్ పట్టణ ఎన్నికలు శివాజీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.ఇట్టి ఎన్నికల్లో భూక్యా రాకేష్ నాయక్ ను పట్టణ అధ్యక్షులు గా జిల్లా అధ్యక్షులు భూక్యా గోవింద్ నాయక్ ఎన్నిక చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం అయిన యావత్ తెలంగాణ బంజారా బిడ్డలు ప్రతి సంవత్సరం జులై మాసంలో రెండవ మంగళవారం రోజున ఘనంగా జరుపుకునే శీత్లా భవాని పండగను రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ రాయికల్ లో అధికంగా గిరిజన ప్రజలు ఉన్నందున గిరిజన పిల్లల ఎదుగుదలకు కేంద్ర ప్రభుత్వం రాయికల్ లో ఏకలవ్య పాఠశాలను మంజూరు చేయాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో రాయికల్ మండల అధ్యక్షులు గూగ్లవత్ చిరంజీవి నాయక్, ప్రధాన కార్యదర్శి భూక్యా శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వసతి గృహాలను తనిఖీ చేసిన ఉపవైద్యాధికారి

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని వడ్డె లింగాపూర్ గ్రామంలో గల ఎస్టీ మిని ప్రభుత్వ వసతి గృహాన్ని జిల్లా ఉప వైద్యాధికారి ఎన్. శ్రీనివాస్ తనిఖీ చేశారు. రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ బీసీ,ఎస్సీ వసతి గృహాలను,ఇటిక్యాల మోడల్ స్కూల్ ను, జగన్నాథపూర్ గిరిజన ఆశ్రమ పాఠశాల, ఒడ్డెలింగాపూర్ ఏస్టి మినీ గురుకులం,ఉప్పు మడుగు కేజీబీవీ,సింగరావు పేట లోని మహాత్మ గాంధీ జ్యోతి రావు పూలె వసతి గృహాలలో దోమల నివారణకు ముందు జాగ్రత్త చర్యగా ఆల్ఫా సైఫర్ మెత్రిన్ స్ప్రే చేయించారు.ఈ సందర్భంగా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ వసతి గృహాల్లో పరిశుభ్రత నియమాలు పాటించాలని,సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత వార్డెన్లకు,ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత,సబ్ యూనిట్ ఆఫీసర్ అవారి శ్రీధర్,హెచ్.ఈ. ఓ.సాగర్ రావు,సూపర్ వైజర్ శ్రీనివాస్,హెల్త్ అసిస్టెంట్స్ భూమయ్య, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

# పెద్దపల్లి

శుక్రవారం 11 జూలై 2025 5


# సోలార్ ప్లాంట్ల నిర్మాణంలో జాప్యం చేస్తే కాంట్రాక్టు రద్దు చేస్తాం

- మొదటి, రెండవ దశలో చేపట్టిన ప్లాంట్ల నిర్మాణాలను అక్టోబర్ లోపు పూర్తి చేయాలి
- బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్ పనులను ఆగస్టు లోపు పూర్తి చేయాలని ఆదేశం
- సోలార్ ప్లాంట్ల నిర్మాణాలపై జరిపిన సమీక్షలో సిఅండ్ఎండి నూనావత్ బలరామ్ నాయక్ హెచ్చరిక

**సూర్య, సెంటినరీ కాలనీ**

రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి సంస్థ చేపట్టిన సోలార్ ప్లాంట్ల నిర్మాణాలను ఒప్పందంలో పేర్కొన్న కాల పరిమితికి లోబడి పూర్తి చేయాలని, నిర్మాణ పనుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న ఏజెన్సీల కాంట్రాక్టులు రద్దు చేస్తామని, బ్లాక్ లిస్టులో పెట్టడం జరుగుతుందని సింగరేణి సీఎండీ నేనావత్ బలరాం నాయక్ హెచ్చరించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో గురువారం సోలార్ ప్లాంట్ల నిర్మాణంలో జరుగుతున్న జాప్యం పై అధికారులు మరియు సంబంధిత కాంట్రాక్టర్లతో ప్రత్యేకించి సమీక్షించారు. మొదటి దశలో ఇంకా పూర్తి చేయాల్సి ఉన్న 54.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల నిర్మాణం, రెండవ దశలో పూర్తి చేయాల్సి ఉన్న 67.5 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్ల నిర్మాణ ప్రక్రియ పై ఆయన నిశితంగా సమీక్షించారు. ఈ నిర్మాణాలను నిర్దేశిత సమయంలోపు పూర్తి చేయకుండా, తీవ్ర జాప్యం చేస్తున్న నిర్మాణ ఏజెన్సీలపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బిల్లుల చెల్లింపుల విషయంలో సింగరేణి సంస్థ నుంచి ఎటువంటి జాప్యం లేనప్పటికీ నిర్మాణ సంస్థలు తమ పనులను సకాలంలో పూర్తి చేయకపోవడం శోచనీయమన్నారు. ఇకనైనా సరే ఇచ్చిన పనులను అక్టోబర్ నెల నాటికి వేగంగా పూర్తి చేయాలని కోరారు. ఇకపై ఎటువంటి పొడిగింపులు ఉండవని స్పష్టం చేశారు. నిర్మాణ ఏజెన్సీలకు ఇదే చివరి అవకాశంగా భావించాలని,నిర్మాణాలను అక్టోబర్ కల్లా పూర్తి చేయనట్లయితే సదరు ఏజెన్సీకి ఇచ్చిన కాంట్రాక్టును రద్దు చేయడం జరుగుతుందని, పనుల పట్ల నిర్లక్ష్య వైఖరి వహించిన వారిని కంపెనీలో బ్లాక్ లిస్టులో పెట్టడం జరుగుతుందని కూడా ఆయన హెచ్చరించారు. నిర్మాణ పనులను అక్టోబర్ నెల కల్లా పూర్తి చేయడానికి సింగరేణి సోలార్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, అంకితభావంతో పని చేయాలని ఆదేశించారు. సోలార్ ప్లాంట్ల పనులను నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయించకపోతే సంబంధిత అధికారుల పనితీరును వారి సర్వీస్ రికార్డులతో నమోదు చేస్తామని హెచ్చరించారు.



మందమర్రిలో 28 మెగావాట్ల సోలార్ ప్లాంట్ కు అనుబంధంగా ఏర్పాటు చేస్తున్న బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ (బి.ఇ.ఎస్.ఎస్) వ్యవస్థ పనులను కూడా ఆగస్టు లోపు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు కాగా కేంద్ర ప్రభుత్వ సూర్య ఘర్ యోజన పథకం కింద సింగరేణి లో వివిధ భవనాల పై చేపట్టిన 32.75 మెగావాట్ల రూఫ్ టాప్ ప్లాంట్ల నిర్మాణపు పనులన్నీ డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డైరెక్టర్ (ఈఅండ్ఎం)డి. సత్యనారాయణ రావు, కోల్ మూమెంట్ ఈడీ ఎస్.డి.ఎం సుభాని, జనరల్ మేనేజర్ (సోలార్) బి.సీతారామం, జనరల్ మేనేజర్ (వర్క్ షాప్) ఫ్రిజరాల్డ్, పీపీడీ(హెచ్వోడీ) విశ్వనాథరాజు, సంబంధిత ఏరియా ఇంజినీర్లు, సోలార్ ప్లాంట్ల ఇంజినీర్లు, వర్క్ షాప్ ఇంజినీర్లు, వివిధ కాంట్రాక్టు ఏజెన్సీల ప్రతినిధులు సమీక్షలో పాల్గొన్నారు.



## సమాజానికి దిశ నిర్దేశం చేసేది గురువులు

- భాజపా జిల్లా అధ్యక్షులు సంజీవ రెడ్డి

**సూర్య - పెద్దపల్లి ప్రతినిధి**

సమాజ మార్గ నిర్దేశకులు గురువులేనని పెద్దపల్లి భాజాపా జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి అన్నారు. గురు పౌర్ణమి సందర్భంగా జిల్లా బీజేపీ కార్యాలయంలో గురు పూజోత్సవ కార్యక్రమాన్ని కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్, కో కన్వీనర్ శ్రీనివాస్ మూర్తి పర్యవేక్షణలో జిల్లా అధ్యక్షులు సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాల్లో ఎందరికో భవిష్యత్ కల్పించేలా విద్యా బుద్ధులు, రచనల ద్వారా ఎందరినో మేలుకొలిపిన రచయితలు, సామాజిక సేవా కార్యకర్తలు బొద్దుల లక్ష్మయ్య, శ్రావణ్ కుమార్, కొండపాక కృష్ణమాచార్యులు, సముద్రాల విజయ శాస్త్రి, మారుతి రాజు, వీరలక్ష్మణ్ శారద, భీష్మా చారి, తదితరులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. మెమెంటోలు బహుకరించి గురు పూజోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా పలువురు రచయితలు, విశ్రాంత అధ్యాపకులు బీజేపీ నాయకులను అభినందించారు. అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడు సంజీవ రెడ్డి మాట్లాడుతూ ప్రతి రంగంలో మనం ముందుకు సాగి ఉన్నత స్థాయికి ఎదగాలంటే గురువు చెప్పే శిక్షణే ముఖ్యమన్నారు. భావి తరాలకు భవిష్యత్ బంగారుమయం చేయడంలో గురువుల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కోమల్ల ఆంజనేయులు, రాంసింగ్, పల్లె సదానందం, వెల్లంపల్లి శ్రీనివాస రావు, చక్రధర్ రెడ్డి, పర్శ సమ్మయ్య, నిర్మల, కొల్లూరి కుమార్, మిట్టపల్లి వెంకటేశం, స్వతంత్ర కుమార్, బెజ్జంకి దిలీప్ కుమార్, సంతోష్, సందీప్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వద్ద ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

**సూర్య, మంథని, రూరల్**



మంథని మండలం రచ్చపల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీ మూల మలుపు వద్ద గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రంగా గాయాలయ్యాయి. మంథని నుండి భూపాలపల్లి జిల్లా తాడిచెర్లకు మోటార్ సైకిల్ పై వెళుతున్న వ్యక్తికి ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తిని మంథని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## దివ్యాంగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

దివ్యాంగుల పెన్షన్ రూ.6వేలకు పెంచి వెంటనే అమలు పరచాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు గోపాల్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్సులో విహెచ్పిఎస్, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ, దివ్యాంగులకు రూ.6వేలు, వృద్ధులు, వితంతువుల రూ.4వేలు బకాయిలతో సహ పెన్షన్ చెల్లించి కాంగ్రెస్ పార్టీ తన మాటను నిలబెట్టుకోవాలని సూచించారు. అధికారంలోకి వచ్చి 18నెలలు గడిచినా అర్హులైన వారికి ఆసరా పెన్షన్ ఇవ్వకుండా రేవంత్ రెడ్డి సర్కారు మోసం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూలై 25న వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగే జిల్లా సన్నాహక సదస్సుకు మందకృష్ణ మాదిగ హాజరవుతారని తెలిపారు. సభను విజయవంతం చేయడానికి అనుబంధ సంఘాల నాయకులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్, మండల ఇంచార్జ్ అంబాల నరేష్, అమీన్ బేగ్, నరిగె మల్లేశ్వరి, శంకరయ్య, కన్నం రఘు, కాసర్ల సంపత్, కల్లెపల్లి రమేష్, గౌస్ పాషా, బుద్దె తిరుపతి, పల్లపు సంపత్, పాల్గొన్నారు.





## గురువులకు సన్మానం

**సూర్య - పెద్దపల్లి రూరల్**

మండలం లోని పెద్ద బొంకూర్ గ్రామంలో మిట్టపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురు పౌర్ణమి సందర్భంగా గురువులను శాలువ కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ పాఠశాలలో గురు దక్షిణామూర్తి చిత్రపటానికి పూల మాల వేసి పిల్లలకు స్వీట్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా మిట్టపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గురువు సమాజం లో ఉన్నత విలువలతో జీవనం సాగించడానికి విద్య ఎంతో ఉపయోగపడుతుంది అని అన్నారు . విద్య నేర్పే గురువుని సత్క రించి వారి ఆశీర్వాదం తీసుకోవడం జీవితంలో మంచి స్థాయికి చేరుకుం టామని అన్నారు. వేద వ్యాసుడు వేదాలను వ్రాసి జ్ఞానబోధ చేస్తే టీచర్ లు సమాజంలో ఉన్నతంగా బ్రతకడానికి విద్యా జ్ఞానం నేర్పిస్తారని కొని యాడారు. ఈ కార్యక్రమం లో హెడ్ మాస్టారు సుదర్శనం , బీసీ మండల అధ్యక్షులు కలవేన రవి, కలవేన రాజేందర్, సేపేల్లి శ్రీనివాస్ చారి, దామర కుంట శ్రీనివాస్, తొటపల్లి మహేష్, టీచర్స్ వెంకట్ రాము లు, శంకర య్య, మల్లికార్జున్, ఇంతియాజ్, మమత, సౌమ్య, మంగ పాల్గొన్నారు.

## ఎలిగేడులో ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ వర్క్ షాప్

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడుమండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో గురువారం ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ వర్క్ షాపు నిర్వహించారు. ఫౌండేషనల్ లిటరసీ,న్యూమరాసి లో రీడింగ్, కాంప్రహెన్షన్ విద్యార్థులలో సులభతర విద్యా బోధన పై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు.మండల రిసోర్స్ పర్సన్స్ పులి వెంకటేశ్వర్ రెడ్డి, యుగేందర్, భాస్కర్, రాజేష్ కుమార్ లు ఒక రోజు శిక్షణను అందించారు. వర్క్ షాప్ ను ఎం ఈ ఓ నరేంద్ర చారి హాజరై కలెక్టర్ విజన్ అండ్ మిషన్ కు అనుకూలంగా ఉపాధ్యాయులందరూ విద్యార్థులలో రీడింగ్ కాంప్రహెన్షన్ లో 8శాతం మేరకు అభివృద్ధిని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలోవర్క్ షాప్ అబ్జర్వేషన్ కు డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ కిరణ్,స్కూల్ కాంప్లెక్స్ హెచ్ ఎం గంద్ర దేవేందర్ రావు,సి ఆర్ పి లక్ష్మీనారాయణ పలు పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 24 గంటలు అయినా దొరకని ఈపి ఆపరేటర్ మృతదేహం

**సూర్య, సెంటినరీ కాలనీ**

మణుగూరు చెరువులో మునిగిపోయిన రామగిరి మండలం రత్నా పూర్ గ్రామానికి చెందిన సుంక శ్రీనివాస్ మృతదేహం గురువారం కూడా లభ్యం కాలేదు. బుధవారం సింగరేణి సమ్మె జరగడంతో తోటి మిత్రులతో కలిసి రేగుల గండి చెరువు వాడా విందు చేసుకున్నారు. ఈ క్రమంలో సరదాగా ఈతకు వెళ్లి ఈపి ఆపరేటర్ శ్రీనివాస్ గల్లంతు అయ్యాడు. దీంతో సింగరేణి రెస్క్యూ, ఎన్ డిఆర్ఎఫ్, ఎస్ డిఆర్ఎఫ్ బృందాలు 3 బోట్ ల ద్వారా గాలింపు చేశారు. గురువారం ఉదయం నుంచి గాలింపు చేసిన శ్రీనివాస్ మృతదేహం దొరకలేదు. 24 గంటలుగా మృతదేహం దొరకకపోవడంతో వీరు వెనుదిరిగి వెళ్లారు. శుక్రవారం తిరిగి గాలింపు చర్యలు చేపట్టనున్నారు. ఈయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

**NOTICE**

**IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE AT KARIMNAGAR**

**O.S.No.740 of 2023**

Between:
**Rai Krishna and Others** .....Plaintiff

AND

**Danda Rajaiah and Others** Respondents/Defendants

**SUMMONS**

To,

**4]. Baira Srinu, S/o. Rajaiah, age 38 years, occ: business, R/o. Kurmapally, Peddapally town and district.**

**5]. Baira Buchaiah, S/o. Yellaiah, age 60 years, occ: business, R/o. Kurmapally, Peddapally town and district.**

WHEREAS the above named petitioner/plaintiff have filed a suit for Perpetual Injunction against you in the above mentioned suit before this Court. You are hereby required to appear in this court in person or by a pleader duly instructed on the **01st August, 2025 at 10-30 AM** to defend the case, failing which the said suit will be heard and determined in your absence.

//BY ORDER OF THE COURT//

**T. VENUGOPAL,**
**Advocate for the petitioner**


## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# జర్నలిస్టులకు అండగా ఉంటా.

- ప్రతి ఒక్కరికి ఉచిత వైద్య సేవలు అందిస్తా.
- కొండగట్టు అభివృద్ధి పనులు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులు పూర్తిచేయాలి.
- స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ

**సూర్య, జగిత్యాల:** వర్కింగ్ జర్నలిస్టులకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని, ప్రతి ఒక్కరికి ఉచిత వైద్య సేవలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ అన్నారు. గురువారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు అనంతరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ ని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్సీ కి పూల బొకే, జర్నలిస్ట్ యూనియన్ మహాసభ మెమొంటోను అందజేశారు. నూతన కార్యవర్గాన్నికి ఎమ్మెల్సీ రమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో ఎమ్మెల్సీ రమణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగిత్యాల ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల 60 సంవత్సరాలు ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని అన్నారు. జగిత్యాల పట్టణ యావర్ రోడు విస్తరణ పనులు యుద్ధ ప్రాదిపాదికనతో వెను వెంటనే పూర్తి చేయాలని కోరారు. కొండగట్టు దేవస్థానం ఉత్తర తెలంగాణలోనే అతి పెద్ద దేవాలయమని కొండగట్టు దేవాలయ అభివృద్ధి , గత ప్రభుత్వం ఇచ్చిన, ఉన్న జీవోలు అన్ని అమలు చేయాలని,



అదనంగా పనులు చేపట్టాలని ఆయన ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేవాలయ అభివృద్ధికి ఎంత మేర ఫండ్ వచ్చింది ఎంతవరకు పనులు జరిగాయి ఇంకేమైనా పనులు జరగవలసి ఉన్నదా దీనిపై పూర్తి వివరాలు నివేదిక ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. భక్తులకు అన్ని విధాలుగా సౌకర్యాలు అందించాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ నూక పెల్లి అర్బన్ కాలనీ మౌలిక సదుపాయాలపై మాట్లాడుతూ డబల్ బెడ్ రూములు పేదలకు ఇచ్చినప్పటికీ అక్కడ పూర్తిస్థాయిలో డ్రైనేజీ, త్రాగునీరు, వీధిలైట్లు, పారిశుద్ధ్యం, శానిటేషన్ పై దృష్టి పెట్టాలని , పెండింగ్లో ఉన్న పనులు పూర్తి చేసి ప్రజలకు బస్సు సౌకర్యం అందించాలని ఎల్ రమణ కోరారు. జగిత్యాల మెడికల్ కాలేజ్ ని పూర్తిస్థాయిలో నిర్మాణాలన్నీ పూర్తి చేసి చేసి పేదలకు తక్షణమే వైద్య సహకారం అందేలాగా చొరవ చూపించాలని, మెడికల్ కాలేజ్ విద్యార్థులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు అందించాలని అన్నారు. తెలంగాణలోనే అతిపెద్ద మ్యాంగో మార్కెట్ జగిత్యాల జిల్లాలో ఉన్నదని వెజిటేబుల్ రైతులకు చాలా ఇబ్బందులు ఉన్నాయనీ, కోతుల బెడదతో రైతులు చాలా నష్టపోతున్నారని, అన్నిచోట్ల కుక్కల బెడద తీవ్రతరమైందని వాటిని నియంత్రించేందుకు అధికారులు చర్యలు చేపట్టి ప్రజలకు రక్షణ కల్పించాలని ఎమ్మెల్సీ ఎల్ రమణ ప్రభుత్వాన్ని కోరారు. దానిపై అధికారులు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు తెలపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ద్యావర సంజీవరాజు, కార్యదర్శి మేనేని రవీందర్ రావు, ఉపాధ్యక్షుడు రాగం రమేష్, కోశాధికారి మేనేని శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రేణికుంట శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి అనంతుల కాంతారావు, పిప్పరి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆముద లింగారెడ్డి, కార్యవర్గ సభ్యులు మాకు రాజలింగం, గుగ్గిళ్ళ సత్యనారాయణ, భూమి వేణు మాధవ్, గోపడి నరేందర్ రావు, కొప్పుల శ్రీధర్, ఎండి ఆజం, మాణిక్యం గంగాధర్, సాగర్ లు పాల్గొన్నారు.

## నేషనల్ ఫిష్ ఫార్మర్స్‌డేలో పాల్గొన్న ఇప్పలపల్లి వాసి



**సూర్య, వీణవంక** ఒడిశా రాష్ట్రం రాజధాని భువనేశ్వర్ లో గురువారం ఐసిఐఆర్ ఆధ్వర్యంలో జరిగిన నేషనల్ ఫిష్ ఫార్మర్స్ డే లో వీణవంక మండలం ఇప్పల పల్లి గ్రామానికి చెందిన ఫిషర్ మెన్ ఎలవేని సదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ మత్స్య రైతుల పక్షాన ఫిషరీస్ మంత్రికి మరల సీడ్ అందించడం జరిగింది. అరుదైన అవకాశం కల్పించిన ఫిషరీస్ జిల్లా అధికారి విజయ భారతి, సిఫా సీనియర్ సైంటిస్ట్ రాజేష్ లకు సదయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ లాస్య పాఠశాలలో ఆషాడ మాసం గోరింటాకు సంబరాలు



**సూర్య, మల్యాల** ఆషాడ మాసం లో స్వచ్ఛమైన గోరింటాకు వేసుకుంటే ఎలాంటి వ్యాధులకు గురికాక ుండా ఆరోగ్యం బాగుంటారని పాఠశాల కరస్పాండెంట్ రాజు అన్నారు గురువారం మల్యాల ఎక్స్ రోడ్ శ్రీ లాస్య పాఠశాలలోని గోరింటాకు సంబరాలు నిర్వహించారు అనంతరం గురు పౌర్ణమి సందర్భంగా విద్యార్థులు గురువులను సన్మానించారు ఈ. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుష్మ తదితరులు పాల్గొన్నారు

## వేద పండితులు పరాంకుశం లక్ష్మణాచార్యను సత్కరించిన బిజెపి పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు



**సూర్య, కరీంనగర్** గురుపౌర్ణమి పురస్కరించుకొని బుధవారం రోజున కరీంనగర్ విద్యానగర్ కు చెందిన వేద పండితులు పరాంకుశం లక్ష్మణాచార్య ను బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు ఘనంగా సత్కరించి, ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రావు మాట్లాడుతూ గురు బ్రహ్మా గురు విష్ణు.. గురుదేవో మహేశ్వరః గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురువే నమః...! , గురువు లేనిదే జీవితం లేదని, గురువులు ప్రతి ఒక్కరి జీవితానికి దిక్సూచి లాంటివారన్నారు. జీవితానికి అవగాహననిచ్చే విజ్ఞానదాత, స్ఫూర్తినిచ్చే మార్గదర్శి గురువేనన్నారు. తల్లిదండ్రులు జన్మను ప్రసాదిస్తే , జీవితానికి వెలుగును ప్రసాదించేది గురువు అన్నారు. పరిస్థితులు అయోమయంలో, సందిగ్ధంలో ఉన్నప్పుడు దారి చూపే గురువు ప్రతి ఒక్కరికీ అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాత.ప్రవీణ్, పలాజీ .ప్రదీప్,విద్యాసాగర్,అరుణ్,చైతన్య, తదితరులు పాల్గొన్నారు



## యాదగిరి శేఖర్ రావుకు గౌరవ డాక్టరేట్

**సూర్య, కరీంనగర్** విద్యారంగంలో 30 సంవత్సరాలుగా చేస్తున్న సేవలకు గుర్తింపుగా హోప్ థియోలాజికల్ యూనివర్సిటీ వారు ప్రముఖ విద్యావేత్త, ట్రస్మా మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రజ్ఞా వికాస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావుకి గౌరవ డాక్టరేట్ పురస్కారం అందజేశారు.కరోనా సమయంలో ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేసే సిబ్బందికి సహాయం, పాఠశాలల రెన్యువల్, ఫైర్ సేఫ్టీ లాంటి అనేక అంశాల్లో వారు చేసిన కృషికి ఇది గుర్తింపు. రాజకీయాలకు అతీతంగా, సేవా తత్వంతో విద్యా రంగం కోసం నిబద్ధంగా పనిచేస్తున్న శేఖర్ రావు గారికి ఈ గౌరవం తెలంగాణకు గర్వకారణంగా నిలిచింది.ఈ సందర్భంగా విద్యాసంస్థల యాజమాన్యాలు ఆయనకు శాలువాలతో, పుష్పగుచ్ఛాలతో సన్మానం చేశారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



**సూర్య, కొత్తపల్లి......** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కరీంనగర్ పార్లమెంట్ ప్రజా సమస్యలపై నిరంతరం అభివృద్ధి లక్ష్యంగా పనిచేసే మహోన్నత నాయకుడు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అని బిజెపి నాయకులు చిట్కూరు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో పదవులు చేపట్టి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజల కోసం నిరంతరం పనిచేసి ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## చినుకులకు చిత్తడిగ కూలిన ఇల్లు

- ఉండటానికి ఇల్లు లేని మాజీ సర్పంచ్ కట్ల కొమరయ్య.



**సూర్య, చిగురుమామిడి** చిగురుమామిడి మండలం, ముదిమాణిక్యం గ్రామంలో బుధవారం రాత్రి కురిసిన వర్షానికి, మాజీ సర్పంచ్, కట్ల కొమరయ్య, నివసిస్తున్నటువంటి ఇంటి గోడలు పైకప్పు కూలడం జరిగింది. కొమురయ్య మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు సర్పంచిగా, నిజాయితీగా గ్రామ ప్రజలకు పాలన అందించాను, కానీ ఇప్పుడు నా పరిస్థితి దయనీయంగా మారింది. ఆనాటి ఇందిరమ్మ ఇచ్చినటువంటి ఇంట్లో ఎన్ని రోజులు జీవనం కొనసాగించాను కానీ రాత్రి కురిసిన వర్షానికి నా ఇల్లు ఉండటానికి పనికిరాకుండా కూలిపోయింది, ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వం వెంటనే స్పందించి %అవబ% గ్రామానికి చేసిన సేవలను గుర్తించి, నాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నన్ను ఆదుకోవాలని బాధితుడు లబోదిబో అంటూ రోదిస్తూ తన ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికులు గ్రామ ప్రజలు, ప్రభుత్వ దృష్టికి అధికారుల దృష్టికి, మంత్రి దృష్టికి నాయకులు తీసుకెళ్లి,మాజీ సర్పంచ్ కొమురయ్యను ఆదుకోవాల్సిందిగా కోరారు.

## సివిల్ సర్వీసెస్ ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య, కరీంనగర్** ఉమ్మడి కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల అభ్యర్థులకు సివిల్ సర్వీస్ (ప్రిలిమ్స్ కమ్ మెయిన్స్) 9 నెలల ఉచిత శిక్షణకు టీజీ బీసీ స్టడీ సర్కిల్ దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. 100 మంది అభ్యర్థులను 12-07-2025న జరిగే ఆన్లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా, మరో 50 మందిని గతంలో ప్రిలిమ్స్ ఉత్తీర్ణులైన వారిలోంచి నేరుగా ఎంపిక చేస్తారు.దరఖాస్తుల గడువు: 16-06-2025 నుండి 08-07-2025తరగతుల ప్రారంభం: 25-07-2025, ముగింపు: 30-04-2026 స్థలం: టీజీ బీసీ స్టడీ సర్కిల్, లక్ష్మీనగర్ కాలనీ, సైదాబాద్, హైదరాబాద్.దరఖాస్తు వెబ్సైట్: www.tgbcstudycircle.cgg.gov.in వివరాలకు: 040-24071178..ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.5000 స్టైఫండ్, రూ.5000 బుక్ ఫండ్ (ఒక్కసారి) లాడ్జింగ్, గ్రంథాలయ సదుపాయం లభిస్తుంది. అని కరీంనగర్ జిల్లా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డా. రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## బూడిగ జంగాల కాలనీలో పోచమ్మ బోనాల ఉత్సవం

**సూర్య, జగిత్యాల అర్బన్** జగిత్యాల పట్టణంలోని బేడ బుడిగజంగాల కాలనీలో ఆషాఢ మాసం సందర్భంగా గురువారం పోచమ్మ బోనాలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా ఘనంగా నిర్వహించబడినవి. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు ఎత్తి, నృత్యాలతో ఆహ్లాదపరిచారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కైరా భూమగౌడ్, బండ శంకర్, బేడా బుడిగజంగం సంఘ అధ్యక్షులు చెన్నూరి వెంకటయ, భాస్కర్ రావు, రాజేశ్వర్ రెడ్డి, రవీందర్, మల్లారెడ్డి, అజయ్ గౌడ్, రవీందర్ రావు, విజయ్, పర్వతం జనార్ధన్, సిరిగిరి సారయ్య, సిరిగిరి వెంకటయ్య, పర్వతం ప్రసాద్, నూనె కనకయ్య, పర్వతం చంద్రయ్య, మోతె సమ్మయ్య తదితర నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



# పారమిత పాఠశాలలో గురుపూర్ణిమ వేడుకలు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నగరంలోని మంకమ్మ తోటలోని పారమిత లిటిల్ జీనియస్, పారమిత ఉన్నత పాఠశాలలో గురుపూర్ణిమ వేడుక లు నయనానందకరంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని పారమిత పాఠశాలల అదినేత డా: ఇనుగంటి ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వ్యాస మహా ముని పుట్టిన రోజు పురస్కరించుకుని గురువారం హిందువులు ప్రతి సంవత్సరం ఆషాడ శుద్ధ పౌర్ణమి రోజున గురుపౌర్ణమి జరుపుకుంటారు. ఈ సంధర్భంగా పారమిత పాఠశాలల అదినేత డా: ఇనుగంటి ప్రసాదరావును విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ నేపద్యంలో ప్రసాదరావు మాట్లాడుతూ గురువులు మనందరికీ మార్గదర్శకులు, ఉపాధ్యాయులను గౌరవించడం వారి ఆశీర్వాదాలు తీసుకోవడం మన కర్తవ్యం. ఈ క్రమంలో మనం చేసిన తప్పులను ఎత్తి చూపిస్తూ మనలను సక్రమ మార్గంలో నడిపే ప్రతి గురువుకి మనం ఋణపడి ఉండాలి అలాగే వారు చూపించిన మంచి మార్గంలో నడుచు కుంటూ మన జీవితానికి సార్ధకత చేసుకోవాలని విద్యార్థు లకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా గురువు యొక్క ప్రాధాన్యాన్ని తెలిపే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు అనుకర్ రావు, వినోదరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత సమన్వయకర్తలు పాల్గొన్నారు.

## నాగుల మాల్యాలలో స్వచ్ఛతపై సర్వే


**సూర్య కరీంనగర్**



గ్రామాలన్నీ స్వచ్ఛంగా విలసిల్లాలనే సంకల్పంతో స్వచ్ఛ సర్వేక్షణ్-2025లో భాగంగా పారిశుద్ధ్య పరిస్థితిని మెరుగుపరిచేందుకు గ్రామ పంచాయతీల్లో కేంద్ర ప్రభుత్వ సర్వే బృందం.. ఆధ్వర్యంలో 'ఆకా డమీ ఆఫ్ మేనేజ్ మెంట్ స్టడీస్' అనే సంస్థ నుంచి గురువారం కొత్తపల్లి మండలం లోని నాగుల మాల్యాల లో అకాడమీ అఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ రీసెర్చ్ ఇన్వెస్టిగేటర్ రాణి పర్యవేక్షణ కు వచ్చారు. చెత్త సేకరణ తీరు, పారిశుద్ధ్య సిబ్బంది చెత్త తరలింపు, ప్రభుత్వ సంస్థల పనితీరు తదితర అంశాలపై నేరుగా ప్రజలతో మాట్లాడి వివరాలు సేకరించారు. చెత్త సేకరణ, వ్యర్థాల నిర్వహణ, సెగ్రిగేషన్ షెడ్డు లో ఎరువుల తయారీ, ప్లాస్టిక్ వినియోగం, ఇంకుడు గుంతల నిర్మాణం, శుద్ధ మైన తాగునీటి సరఫరా, పచ్చదనం, ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, బహిరంగ ప్రదేశాల్లో పారిశుధ్య పరిస్థితి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కార్యక్రమాల అమలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని మార్కులు కేటాయిస్తూ సర్వే నిర్వహి ంచారు. గ్రామంలో 16 నివాస గృహాలను సందర్శించి వారి అభిప్రా యాలను క్రోడీకరించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె.శ్రీనివాస్,మండల పంచాయతి అధికారి P.V నర్సింసి ంహా రెడ్డి ,SBM జిల్లా కోఆర్డినేటర్ రమేష్,పంచాయతి కార్యదర్శులు కవిత, కన్య కుమారి, భాగ్యలక్ష్మి ,ANM, అంగన్వాడీ,ఫీల్డ్ అసిస్టెంట్, ఆశ, టీచర్స్, ఉపాధ్యాయులు, GP సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ విజయ దుర్గ దేవి దేవాలయంలో ఘనంగా శాకాంబరి నవరాత్రి ఉత్సవాలు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ పట్టణం కిసాన్ నగర్ లోని శ్రీశ్రీశ్రీ విజయదుర్గ దేవి ఆలయంలో శాకాంబరి అమ్మవారి ఆషాడ మాస నవరాత్రి ఉత్సవాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. శాకాంబరి ఉత్సవాల్లో భాగంగా ఈనెల పదవ తేదీ , చివరి రోజున శాకాంబరి అమ్మవారి విశేష అలంకరణ దర్శనం ,మహా హారతి లను వైభవంగా నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ తెలిపింది. శాకాంబరి ఉత్సవాలు అంటే అమ్మవారిని శాఖాహారంతో అలంకరించి పూజించే ఒక పండుగ అని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఇది ఆషాడ మాసంలోనే వస్తుందని, ఉత్సవాలలో అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు, పండ్లు , ఆకుకూరలతో అలంకరించడం జరుగుతుందని తెలిపారు. శాకంబరి ఉత్సవాలు ఆహార భద్రత , పంటల సమృద్ధి, ప్రకృతి యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తా యన్నారు. ఈ ఉత్సవాలకు అశేష సంఖ్యలో తరలివచ్చే భక్తులు అమ్మవా రితో తమ బంధాన్ని పెంచుకుంటారని ఆలయ నిర్వాహకులు తెలియజే శారు. పదవ తేదీన జరిగే నవరాత్రి ఉత్సవాల ముగింపు కార్యక్రమాలను సమస్త భక్తులు విజయవంతం చేసి, అమ్మవారి ఆశీర్వాదం పొందాలని విజ్ఞప్తి చేశారు.

## సెయింట్ జార్జ్-CBSE లో కౌన్సిల్ ఎన్నికలు

**సూర్య కొత్తపల్లి**



కరీంనగర్ లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల(CBSE)లో గురువారం రోజున విద్యార్థి కౌన్సిల్ ఎన్నికలను నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల హెడ్ బాయ్, హెడ్ గర్ల్, స్పోర్ట్స్ క్యాప్టెన్ మరియు డిప్యూటీ హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డిప్యూటీ స్పోర్ట్స్ కెప్టెన్లతోపాటు విద్యార్థుల వివిధ విభాగాల లీడర్లను ఎన్నుకున్నారు. చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ముఖ్యపాత్ర పోషిస్తాయని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సరైన పద్ధతిలో వినియోగించుకోవాలని, విద్యార్థులకు ఈ దశలోనే ఎన్నికల గురించి అవగాహన తెలియజేయుటకై మరియు నాయకత్వ లక్షణాలు యొక్క ప్రాముఖ్యత బాధ్యతలను తెలియజేయుటకు ఎన్నికలు నిర్వహిస్తున్నామని మరియు ఈనాటి ఎన్నికల ఫలితాలు ఈ శనివారం రోజున ప్రకటింపబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రియదర్శిని , వైస్ ప్రిన్సిపాల్స్ నిరంజన్ , ప్రసాద్ రెడ్డి , సాంఘిక శాస్త్ర బృందం, విద్యార్థులు మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు

### -రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలలో ప్రతిభా ప్రదర్శన

**సూర్య కరీంనగర్**



హైదరాబాద్‌లో జరిగిన ఎస్ఐపి అబాకస్ రాష్ట్ర స్థాయి పోటీలలో అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు ప్రతిభను చాటారు. 7వ తరగతి విద్యార్థిని ఇ. అన్విత రాష్ట్రంలో ప్రథమ స్థానం, నగదు బహుమతి, మెడల్, సర్టిఫికేట్ సాధించగా, జి. మ. హర్షిత్ రజత పతకం, ఎండీఏ ఇస్లాం (6వ తరగతి) మొదటి రన్నరప్ అవార్డు, మెడల్, సర్టిఫికేట్ పొందారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో చైర్మన్ డా. వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, అబాకస్ విద్యార్థుల మేధస్సు, ఏకాగ్రత పెంపుకు ఉపయోగపడుతుందని తెలిపారు. భవిష్యత్ పోటీల్లో విజయం సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేజిబివి పాఠశాలలో PET కాంట్రాక్ట్ పోస్టు భర్తీ

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ జిల్లాలో ఖాళీ అయిన కేజిబివి PET (కాంట్రాక్టు) పోస్టు భర్తీకి 2023లో నిర్వహించిన అర్హత పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులలో రోస్టర్ కామ్ మెరిట్ ప్రకారం 1:3 నిష్పత్తిలో అభ్యర్థులను ఫోన్ కాల్/మెసేజ్ ద్వారా సంప్రదించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. వివరాలు www.karimnagardeo.com వెబ్‌సైట్‌లో పొందుపరచబడతాయి. ఎంపికైన అభ్యర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, రెండు సెట్స్ అటెస్టెడ్ జిరాక్స్, మూడు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో తేదీ: 11-07-2025 ఉదయం 11:00 గంటలకు కరీంనగర్ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో హాజరుకావలెను.

## ఘనంగా గురుపూజోత్సవము

**సూర్య తిమ్మాపూర్**




స్థానిక జెడ్ పి హెచ్ ఎస్ ఎల్ఎండి కాలనీలో గల పాఠశాలలో ఘనంగా గురుపూజోత్సవ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్ర మంలో సీనియర్ ఉపాధ్యాయులు శ్రీ అశోక్ గారిని విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు ఇట్టి కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు శ్రీనివాస్ ,ఉపాధ్యాయులు ముంతాజ్ ఫాతిమా, భాస్కర్ రెడ్డి, రవి, పిడి బన్సీలాల్ మురళీకృష్ణ విజయ దేవి, సంపత్ కుమార్ ,లచ్చుమ్మ ,జైపాల్ రెడ్డి లు పాల్గొనడం జరిగింది.

## శ్రీ సరస్వతీ శిశుమందిర్ హై స్కూల్ లో గురుపౌర్ణమి వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



శ్రీ సరస్వతీ శిశుమందిర్ హై స్కూల్ లో గురుపౌర్ణమి సందర్భంగా ఘనంగా సరస్వతీ హోమం గురు పూజోత్సవం నిర్వహించబడింది. గురువు మహిమను తెలియజేస్తూ, విద్యార్థుల హృదయాలలో నైతిక విలువలు, గురువుల పట్ల గౌరవ భావనను పెంపొందించే ఉద్దేశ్యంతో ఈ వేడుకలు ప్రతీ సంవత్సరం ఘనంగా నిర్వహించడం పరంపరగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ డిప్యూటీ సీ ఈ ఓ పవన్ కుమార్ హాజరై విద్యార్థులకు పర్యావరణమ పరిరక్షణ కై మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డా. ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, తణుకు మహేష్, డాక్టర్ చక్రవర్తుల రమణా చారి, ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, గోలి పూర్ణ చందర్, కొత్తూరి ముకుందం, గట్టు రాం ప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకులాదేవి, అయ్యగారు శంకర్ ఆర్యన్, గుగ్గిలపు రమేష్, పోలేటి శ్రీధర్, అధ్యాపక బృందం, విద్యార్థులు, ఇతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ప్రమాదకర వృక్షాన్ని తొలగించిన యూత్ కాంగ్రెస్ నాయకుడు

**- జేరిపోతుల వాసు**

**సూర్య కరీంనగర్ టౌన్**



కొత్తపల్లి జగిత్యాల్ రోడ్డుపై వర్షాల కారణంగా కూలి పోతున్న స్థితికి చేరిన వృక్షాన్ని ముందుగానే గుర్తించి, సామాజిక బాధ్యతగా కొత్తపల్లి డివిజన్ విద్యుత్ శాఖ అధికారులను సమాచారం అందించిన యూత్ కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు జేరిపోతుల వాసు అధికారుల సమక్షంలో వృక్షాన్ని సురక్షితంగా తొలగించే చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారి రఘు మాట్లాడుతూ, వాసు చూపిన సామాజిక దృక్పథం అభినంద నీయమని అన్నారు. వాసు మాట్లా డుతూ, వర్షాకాలంలో ప్రజలంతా అప్రమ త్తంగా ఉండాలని, ఎలాంటి ప్రమాదాలను ముందుగానే నివారించేందుకు సంబంధిత శాఖలతో సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాసు తో పాటు రాపర్తి రాజు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## కరీంనగర్ ఆర్డిఓ ను సన్మానించిన దొగ్గలి శ్రీధర్

**సూర్య కరీంనగర్**



గురు పౌర్ణమి పురస్కరించుకొని తల్లిదండ్రులు మనకు జన్మను ప్రసాదిస్తే జ్ఞానబిక్షతో మనలోని అజ్ఞాన తిమ్మి రాన్ని పారద్రోలి మన జీవితాన్ని వెలుగు వైపు నడిపించే సారధులు, అజ్ఞానం అనే చీకటి నుంచి స్నానం అనే వెలుగు వైపు మనల్ని నడిపించే ఆధ్యాత్మిక గురువులు... గురు పౌర్ణమి పురస్కరించుకొని తన గురువైన కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్ ను బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ శాల్వతో సన్మాని ంచి స్వీట్ తినిపించి ఆయన ఆశీర్వాదములు తీసుకోవడం జరిగింది.

# ఆషాఢమాసం.. గోరింటాకు సంబురం..

## - మైదాకు కోసం.. మగువల పోటా పోటీ. - ఆడ పిల్లల చేతికి అందాన్నిచ్చే ఆషాఢం

### - ప్రకృతి తెచ్చిన సౌందర్యంగా గుర్తింపు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ఆషాడ మాసం వచ్చిందంటే చాలు... ఆడపిల్లలకు గోరింటాకు సంబరాన్ని తెచ్చినట్టే... తమ చేతికి అందాన్ని తెచ్చే గోరింటాకును పెట్టుకునేందుకు ఆడపడుచులు ఆ ఇల్లు ఈ ఇల్లు వెతకాల్సిందే.. ఇటు ఎర్రగా పండిన గోరింటాకు చేతికి అందాన్ని ఇస్తుంది.. అటు ప్రకృతి ఇచ్చిన ప్రసాదంగా భావిస్తూ సర్వరోగ నివారిణి గాను గుర్తింపు పొందుతుంది... ఆషాడ మాసంలో మగువలు తమ చేతికి అందంగా అలంకరించుకుని తెలంగాణలో మైదాకు అని ముద్దుగా పిలుచుకునే.. "గోరింటాకు"పై ప్రత్యేక కథనం.





**- ఆడపిల్లలకు ఎంతో ఇష్టం..**

గోరింటాకు అంటే ఆడపిల్లలు ఇష్టపడని వారు ఉండరు. గోరింటాకు చేతులకు పెట్టుకొని అది మంచి రంగుతో పండిందంటే అతివల ఆనందానికి అవధులే ఉండవు. అంతేకాకుండా మగువ అందాన్ని పెంచడంలోనూ ఆరోగ్యాన్ని ఇవ్వడంలోనూ గోరింటాకు పాత్ర పోషిస్తుందని చెబుతుంటారు. గోరింటాకు ఎంత ఎర్రగా పండితే అంత మంచి భర్త వస్తాడని పెద్దల నమ్మకం. ఆషాడ మాసంలో కొత్తపెళ్లి కూతుర్లు తన సొంత ఇంటికి వస్తారు. ఆషాడమాసంలో గోరింటాకు పెట్టుకొని సౌభాగ్యాన్ని పెంచుకుంటారు. అరచేతిలో గోరింటాకు పెట్టుకోవడంతో దాని వెనుక అనేక ప్రయోజనాలున్నాయి. గోరింటాకుకు ఒక పెద్ద చరిత్రనే ఉంది.

**- 'గౌరీ ఇంటి' ఆకే.. ఈ గోరింటాకు.**

గౌరీదేవి బాల్యంలో చెలి కత్తెలతో వనంలో ఆటలాడే సమయాన రజస్వల ఔతుంది. ఆ రక్తపు చుక్క నేలతాకినంతనే ఓ మొక్క పుడుతుంది. ఈ వింతను చెలులు పర్వతరాజుకు చెప్పగా, సతీసమేతంగా చూసేందుకు వస్తాడు. అంతలోనే ఆ చెట్టు పెద్దదై నేను సాక్షాత్తూ పార్వతీ రుధిరాంశతో జన్మించాను. నా వలన లోకానికి ఏ ఉపయోగం కలదూ. ? అని అడుగుతుంది. అపుడు పార్వతి(గౌరి) చిన్నతనపు చపలతతో ఆ చెట్టు ఆకు కోస్తుంది. ఆమె వేళ్ళు ఎర్రబారిపోతాయి. అయ్యో బిడ్డ చేయి కందిపోయినదనుకునే లోపుగానే పార్వతి నాకు ఏ విధమైన బాధా కలుగలేదు, పైగా చాలా అలంకారంగా అనిపిస్తోంది అంటుంది.

**- దోషాలు తొలగించే గోరింటాకు.**

పర్వతరాజు ఇక పై స్త్రీ సౌభాగ్యం చిహ్నంగా ఈ గౌరింటాకు మానవ లోకంలో ప్రసిద్ధం అవుతుంది. రజస్వల సమయాన ఉద్భవించిన ఈ చెట్టు, స్త్రీల గర్భాశయ దోషాలు తొలగిస్తుంది. అతిఉష్ణం తొలగించి స్త్రీల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. తన వర్ణం వలన చేతులకు, కాళ్లకూ అందాన్నిచ్చే అలంకారవస్తువు గా వాడబడుతుంది. అదే ఈ చెట్టు జన్మకు సార్థకత అని పలుకగా, గౌరితో సహా అందరూ ఆ చెట్టు ఆకుల పసరుతో చేతులు కాళ్లూ అందంగా తీర్చిదిద్దుకుంటూ ఉంటారు. ఆ సమయంలో కుంకుమకు సందేహం కలుగుతుంది. నుదుటన కూడా ఈ ఆకు వలన బొట్టు దిద్దుకుంటారేమో. .! నా ప్రాధాన్యత తగ్గిపోతుందేమోనని గౌరితో సందేహంగా చెప్పగా, గౌరి, గౌరింట నుదుటన పండదు అంటుంది. కావాలంటే చూడండీ గోరింటాకు నుదుటన పండదు.

**- శాస్త్రపరంగా ఔషధ గుణాలెన్నో.**

ఇక శాస్త్రపరంగా గర్భాశయదోషాలు తీసేస్తుంది. అరచేతి మధ్యలో స్త్రీ గర్భాశయానికి రక్తం చేరవేసే ప్రధాననాడులు ఉంటాయి. వాటిలోని అతి ఉష్ణాన్ని లాగేసి ప్రశాంత పరుస్తుంది గోరింటాకు. ప్రసవం కాగానే గోరింటాకు ముద్దగా నూరి ఆ బాలింత చేత మింగిస్తే ప్రసవం వలన ఏర్పడే గర్భాశయ బాధలు నయం ఔతాయి.

**- గోరింటాకు బాగా పండితే చక్కని భర్త**

స్త్రీలోని స్త్రీత్వపు హార్మోనుల పని తీరు చక్కగా ఉన్నందు వలన దేహం కూడా అందంగా సున్నితంగా ఉంటుంది. అలా లేతగా ఉన్న చేత పెట్టుకున్న గోరింటాకు మరింత అందంగా పండి కనిపిస్తుంది. అలా పండటం అనేది ఆ మగువ ఆరోగ్యాన్ని సూచిస్తుంది. ఆరోగ్యమే మహాభాగ్యం అందంగా ఉన్న అమ్మాయికి చక్కని భర్త వస్తాడు, ఆరోగ్యకరమైన దాంపత్యానికి కారణమైన భార్యను ప్రేమిస్తాడుకదా. పెద్దవాళ్ళు ఏం చెప్పినా దూరదృష్టి తోనే చెబుతారండీ. అపోహాలేం కాదు. గౌరింటి ఆకును అందరం శాస్త్రీయంగా ఆదరిస్తే మనకూ అన్ని విధాలా ఆరోగ్యం ఆనందం. సంవత్సరానికోమారు పుట్టింటికి పోతుందండోయ్. అంటే పార్వతి దగ్గరికి. ఆషాఢమాసంలో అక్కడున్నపుడు కూడా తనను మరచి పోకుండా ఉండాలని తప్పక పెట్టుకోవాలని కోరిందట.

**- తరాలు మారినా తగ్గని ఆదరణ.**

తరాలు మారుతున్న ఆషాడ మాసం వచ్చిందంటే గోరింటాకు పెట్టుకుని సంస్కృతికి మాత్రం ఆదరణ తగ్గడం లేదు. టెక్నాలజీ పెరుగుతూ సాంకేతిక రంగం కొత్త పుంతలు తొక్కుతున్న నేటి కంప్యూటర్ కాలంలోనూ గోరింటాకు ఏమాత్రం ప్రాధాన్యత కోల్పోలేదు. ఇప్పటికీ పాత తరాల మాదిరిగానే గోరింటాకు పెట్టుకునేందుకు చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు విద్యార్థులు, యువతులు, మహిళలు ఇలా చివరికి ముసలివారు సైతం గోరింటాకు పెట్టుకుంటూ ఆషాడ మాసంలో తమ సంబరాన్ని రెట్టింపు చేసుకుంటున్నారు.

# ఇంట్లో ఒంటరిగా ఉన్నవారు, ముఖ్యంగా మహిళలు అప్రమత్తంగా ఉండాలి

### - కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్, జూలై 10: ఇంట్లో ఒంటరిగా నివసించేవారు, ముఖ్యంగా మహిళలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ (సీపీ) గౌస్ ఆలం ఐపీఎస్ ప్రజలకు సూచించారు. ఇటీవల కరీంనగర్ త్రీ టౌన్ పరిధిలో ఒంటరిగా నిద్రిస్తున్న మహిళ మెడలో నుండి దుండగులు పుస్తెల తాడును లాక్కెళ్లిన ఘటనను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. త్రీ టౌన్ ఇన్‌స్పెక్టర్ జాన్ రెడ్డి, సిబ్బంది తక్షణమే స్పందించి నిందితులను పట్టుకుని, సొత్తును స్వాధీనం చేసుకున్నారని, నిందితులను జైలుకు పంపించారని సీపీ తెలిపారు. ఈ సందర్భంగా సీపీ ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. నిద్రించే ముందు తలుపు గడియలు సరిగ్గా వేసుకున్నారని నిర్ధారించుకోవాలని సూచించారు. ఊరెళ్లేవారు ఇంట్లోని బంగారు ఆభరణాలు, నగదును బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలని లేదా సురక్షితంగా దాచుకోవాలని, బీరువా తాళాలను వెంట తీసుకెళ్లాలని సూచించారు. ఇంటి ప్రధాన ద్వారానికి సెంట్రల్ లాకింగ్ సిస్టమ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఐపీ సీసీ కెమెరాల ద్వారా ఇంటి పరిసరాలను మొబైల్‌లో పరిశీలించుకోవచ్చని తెలిపారు.



బయట గేటుకు తాళం వేయకుండా లోపలి నుండి గొళ్ళెం వేసి, ఇంట్లోపల, బయట లైట్లు వేసి ఉంచాలని సూచించారు. అపార్ట్‌మెంట్లలో సీసీ కెమెరాలు లేదా వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేసుకోవడం తప్పనిసరి అని పేర్కొన్నారు. ఇళ్లకు తాళం వేసి వెళ్లే ముందు చుట్టుపక్కల వారికి, స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కాలనీలు, అపార్ట్‌మెంట్ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తుంటే వెంటనే పోలీసులకు లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని కోరారు. స్థానిక నివాసితులు సంఘాలుగా ఏర్పడి రాత్రి వేళల్లో గస్తీ నిర్వహించాలని, దొంగతనాలను అరికట్టడానికి 50 నుండి 100 మందితో కూడిన సంఘాలు ఏర్పడి వాచ్‌మెన్‌ను నియమించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరిస్తే నేరాలను నియంత్రించవచ్చని సీపీ ఆశాభావం వ్యక్తం చేశారు.



# అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యం

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండలంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సుడిగాలి పర్యటన చేశారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.మొదట చొప్పదండి మున్సిపాలిటీ ద్వారా కొనుగోలు చేసిన చెత్త సేకరించే 40 లక్షల రూపాయల విలువ గల ఐదు నూతన వాహనాలను ప్రారంభించారు. జవహర్ నవోదయ విద్యాలయంలో 15 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం విద్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆర్నకొండలో ఎమ్మెల్యే నిధులతో మడేలయ్య స్వామి గుడి వద్ద నూతనగా ఏర్పాటు చేసిన బోర్ మోటార్, రాజన్నల కులస్తుల గొర్రె మేకల సహకార మార్కెట్టులో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైటును ప్రారంభించారు. అనంతరం బస్టాండ్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.చివరిగా గురుపౌర్ణమి పురస్కరించుకుని మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్‌లో ఒంటరిగా నిద్రిస్తున్న మహిళ మెడలో బంగారు గొలుసు దొంగతనం

### - ఇద్దరు అరెస్ట్

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ పట్టణంలోని మారుతి నగర్‌లో ఒంటరిగా నిద్రిస్తున్న మహిళ మెడ నుంచి 42.5 గ్రాముల బంగారు గొలుసు దొంగిలించిన ఘటనలో ఇద్దరు నిందితులు అరెస్ట్ చేశామని కరీంనగర్ త్రీ టౌన్ సిఐ జాన్ రెడ్డి తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యక్తం నిందితులు అయిన చింతకింది సదాశివ,టేకుమల్ల నాగరాజు ఇద్దరూ కరీంనగర్ నివాసితులు... వారి వద్ద నుంచి బంగారు గొలుసు, దొంగతనానికి ఉపయోగించిన బైక్, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.నిందితులు ఆన్లైన్ గేమ్స్ వల్ల అప్పుల్లో కూరుకుపోయి డబ్బు కోసం ఒంటరిగా ఉన్న మహిళల కదలికలు గమనించి దొంగతనానికి పాల్పడ్డారు. బాధితురాలు నిద్రిస్తున్న సమయంలో గొలుసు లాక్కొని పారిపోయారు.నిందితుల్లో నాగరాజు గొలుసు అమ్మే ప్రయత్నంలో గర్రెపల్లి వద్ద పట్టుబడ్డాడు. అతని సమాచారంతో సదాశివను హౌసింగ్ బోర్డు కాలనీలో అరెస్ట్ చేశారు అని తెలిపారు.నిందితుల అరెస్ట్‌కు కృషి చేసిన పోలీసులను సీఐ అభినందించారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్**

వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన అర్హులైన వారిని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి ఏదో రకంగా సహాయం అందే విధంగా కృషి చేస్తున్నామని ప్రజల ఇబ్బందులు తొలగించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తోందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.చెక్కులు పొందిన వారిలో దానవేణి రమేష్,కటకం దేవయ్య,కుర్ర రాజేశ్వరి,గాజుల తిరుపతి,పెనుకుల సాయి కిరణ్,మహమ్మద్ యూసుఫ్, అస్మా సుల్తానా ఉన్నారు.



### ఎస్ ఎస్ సి ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సంపాదించిన

# విద్యార్థిని, విద్యార్థులకు బహుమతుల ప్రధానం

**సూర్య కొత్తపల్లి**

గంగపుత్ర సంఘం కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో, ఈ సంవత్సరం ఎస్.ఎస్.సి మరియు ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థి విద్యార్థినులకు ప్రతిభా పురస్కారాలు చెక్కుల రూపంలో అందజేశారు.ఒక్కొక్కరికి రూ. 2000 చొప్పున ఈ నగదు బహుమతులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా సంఘానికి సేవలందించిన కీర్తిశేషులు సందీరి బాలయ్య కీర్తిశేషులు ఏ.ఎల్. మల్లయ్య చిత్రపటాలకు పుష్పగుచ్చాలు సమర్పించి ఘన నివాళులు అర్పించగా, వక్తలు ఆశయాలు, మార్గదర్శకాలను స్మరించుకున్నారు. విద్యార్థులకు మెమెంటోలు బహుకరిస్తూ, సంఘ



నాయకులు అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి గంగపుత్రుల కీర్తిని ఇంకా పెంపొందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాన్ని తల్లిదండ్రులు, గంగపుత్ర సంఘ పెద్దలు, సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు. ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో మోసం అంజయ్య సంఘ అధ్యక్షులుడి. శంకర్ మాజీ కరీంనగర్ మేయర్ చేతి ధర్మయ్య మాజీ ఫిషరీస్ సొసైటీ చైర్మన్కంటే రామచందర్ అసోసియేట్ ప్రెసిడెంట్ గడప కోటేష్ కుమార్ సెక్రటరీ నాగుల రాజారామ్గడప నరసింహ స్వామి పెద్దపెల్లి కనకమోహన్ రిటైర్డ్,ఎమ్మార్వో మల్లన్న గడప సత్యనారాయణ ఉపాధ్యక్షులు పెద్దపెల్లి సత్యనారాయణ ఉపాధ్యక్షులుసంఘ కార్యవర్గ సభ్యులు ఇతర గంగపుత్ర సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రైమరీ స్కూల్ పిల్లల బోధనకు ఎల్ఈడి టివి వితరణ

**సూర్య కరీంనగర్**

ఒద్యారం మాజీ సర్పంచ్ సంపత్ వారి గ్రామ ప్రైమరీ స్కూల్ పిల్లల బోధనకు ఎల్ఈడి టివి కావలని తెలియజేయడంతో మాజీ కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేడ్డవేణి మధు కొండ కుమార్ లకు తెలపగా వారు గురువారం పిల్లలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర స్వామి టెంపుల్ చైర్మన్ శ్రీనివాస్ గారు, బావుపేట మాజీ ఉప సర్పంచ్ పెంచాల శ్రీలత తిరుపతి, వొళ్ళాల కిరణ్, బూస కరుణాకర్, కటకం కరుణాకర్, వేణు, శ్రీకాంత్(లల్లు ), తమిళ్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## గంగాధర లయన్స్ క్లబ్ అధ్యక్షుడుగా గుడి అనంత రెడ్డి

**సూర్య గంగాధర**



గంగాధర మండలం లయన్స్ క్లబ్ అధ్యక్షుడుగా గుడి అనంత రెడ్డి ఎన్నికయినట్లు జిల్లా ఉప గవర్నర్ మొర బద్రేశం తెలిపారు. 2025బి2026 సంవత్సరంనకు గాను నూతన కార్యవర్గం ఏర్పాటు చేయగా కార్యదర్శి గా గుండవేని రాజు కోశాధికారిగా ఇప్పలపల్లి లక్ష్మణ్, మొదటి ఉపాధ్యక్షులుగా ఎడ్ల శ్రీనివాస్, రెండవ ఉపాధ్యక్షులుగా ఇప్పలపల్లి శంకరయ్య లను ప్రమాణ స్వీకారం చేయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మొదటి జిల్లా ఉప గవర్నర్ మోర భద్రేశం, జిల్లా కోశాధికారి గాలి వెంకన్న, రీజియన్ చైర్మన్ కొల్లూరు జితేందర్, జోన్ చైర్మన్ కర్ర ప్రభాకర్ రెడ్డి,ఇమ్మీడియట్ పాస్ట్ జోన్ చైర్మన్ గుర్రం బాపురెడ్డి,మాజీ జోన్ చైర్మన్లు పర్రెం లక్ష్మారెడ్డి,వైద రామానుజం ఇతర లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ కి సన్మానం

### - మాజీ సర్పంచి వంగర మల్లేశం

**సూర్య చిగురుమామిడి.**

చిగురుమామిడి రక్షకభట కార్యాలయములో SI గా బాధ్యతలు చేపట్టిన ఆర్ సాయి కృష్ణని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పిన మండల కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తలు అభినందనలు తెలియ చేయడమైనది. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండాపూర్ మాజీ సర్పంచి వంగర మల్లేశం,కూతురు మల్లారెడ్డి,బస మల్లారెడ్డి,కవి రచయిత, సామాజిక కార్యకర్త, సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త,కొత్తపల్లి సత్యనారాయణ, గుజ్జుల తిరుమల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 12 న సివిల్స్ ఉచిత శిక్షణ కొరకు ఆన్ లైన్ స్క్రీనింగ్ టెస్ట్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

తెలంగాణ వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో, తెలంగాణ వెనుకబడిన తరగతుల ఉద్యోగ, నైపుణ్య అభివృద్ధి, శిక్షణ కేంద్రము తెలంగాణ బీ.సి.స్టడీ సర్కిల్ వారిచే హైదరాబాద్ లో 9 నెలల ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు కరీంనగర్ జిల్లా స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవి కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉచిత శిక్షణ కొరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొన్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా (జగిత్యాల, పెద్దపల్లి), మంచిర్యాల్ జిల్లా కీ చెందిన అభ్యర్థులకు ఆన్ లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ఈ నెల రెండవ శనివారం నాడు ఉదయం 12 గంటల నుండి 2 గంటల వరకు నిర్వహించబడును. కావున ఆన్లైన్ లో ధరఖాస్తు చేసిన అభ్యర్థులు వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో, వారికి కేటాయించిన సమయములో సంబంధిత ఇంజనీరింగ్ కళాశాలలో, హాల్ టికెట్, ఏదైనా గుర్తింపు కార్డు తో హాజరుకాగలరు. పరీక్ష సమయం రెండు గంటలు.అభ్యర్థులు హాల్ టికెట్లు వెబ్ సైట్ %ట్ట్రజూ:7/స్త్రఎఎెర్బఒఎఓఅతీఎశ్రీవం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ% నుండి డౌన్ లోడ్ చేసుకోవలసిందిగా కోరుతున్నాం. అభ్యర్థులు సంబంధిత కళాశాలలో పరీక్ష కే%శీ%ద్రానికి హాల్ టికెట్ తో 30 నిముషాలు ముందుగా చేరుకోగలరు. మరిన్ని వివరాల కోసం ఫోన్ నెంబర్ 0878 – 2268686 లో బీ.సి.స్టడీ సర్కిల్, కరీంనగర్ కార్యాలయంలో ఆఫీస్ పని వేళలలో సంప్రదించండి అని సూచించారు.

## రైతులకు అందుబాటులో కంది విత్తనాలు

**సూర్య మేడిపల్లి /భీమవరం**



రెండు మండలాల రైతులకు కావలసిన ఎన్ ఎఫ్ ఎస్ ఎం పథకం కింద అందించే ఎల్ ఆర్ జి 52 రకం, పి ఆర్ జి 176 రకం కంది విత్తనాలు మేడిపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయాధికారి కార్యాలయంలో 45 బస్తాలు మినీ కిట్ల రూపంలో అందుబాటులో ఉన్నాయని గురువారం రోజు వ్యవసాయాధికారి మహమ్మద్ సాజిద్ అలీ తెలిపారు. అవసరమైన రైతులు పట్టాదార్ పాస్ బుక్కు తీసుక వచ్చి పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ వినోద్ కుమార్, డైరెక్టర్ల సమక్షంలో రైతులకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు మంజుల, రచన, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

### - ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణం లోని సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 6.30 గం లకు అభిషేకంతో పూజలు ప్రారంభించారు. మధ్యాహ్నం 12 గం లకు హారతి, అనంతరం పల్లకి సేవ, అన్న ప్రసాదం నిర్వహించారు. ఆలయ కమిటి ఆహ్వాన మేరకు గురుపౌర్ణమి వేడుకలలో ఎమ్మెల్యే డా :మేడిపల్లి సత్యం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ కమిటి చైర్మన్ గుర్రం హన్మంతరెడ్డి ,దండె లింగన్న,దూస రాము, లు ఎమ్మెల్యే పన్మానం చేసి ఆలయ మేమోంటో అందజేశారు.ఈ కార్యక్రమం లో కటకం మల్లికార్జున్, కొల్లూరి ఆనందం,తాటిపెల్లి అంజయ్య, కొత్తపెల్లి లక్ష్మణ్ బాబు, గుర్రం చెంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విజయ హాస్పిటల్ లో అరుదైన శస్త్ర చికిత్స

### -రెండు కిలోల కంతి తొలగింపు

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని నాగులపేట గ్రామానికి చెందిన లక్ష్మీ 50 సంవత్సరాలు కడుపులో ఉబ్బ సం మరియు విపరీతమైన నడుము నొప్పితో అనేక హాస్పిటల్ తిరిగినప్పటికీ నయం కాకపోవడంతో కోరుట్ల పట్టణంలోని విజయ హాస్పిటల్ లో సందర్శించగా ఈరోజు అరుదైన అల్ట్రా సౌండ్ స్కానింగ్ ద్వారా అరువది మూడు సెంటీమీటర్ల పొడవు కనితి ఏర్పడంతొ విజయ ఆసుపత్రి డాక్టర్లను సంప్రదించగా డాక్టర్ రాజేష్ కంతి ఏర్పడిందని శస్త్ర చికిత్సతో కంతిని తొలగించవచ్చని వైద్యులు తెలుపగా వారు అంగీకరించడంతో శస్త్ర చికిత్స నిర్వహించారు. శాస్చికిత్స సర్జన్ డాక్టర్ నారాయణ ఎమ్మెస్ డాక్టర్ ప్రియాంక డి జి ఓ డాక్టర్ జగదీష్ అనస్తీసియా లు పాల్గొని సుమారు గంటన్నర సేపు శస్త్ర చికిత్స చేసి కనితిని తొలగించారు. లక్ష్మీ ఇప్పుడు ఆరోగ్యకరంగా ఉన్నారని వైద్యులు తెలిపారు.

## సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### - జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్

**సూర్య,రాయికల్**



సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు,అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ అన్నారు.రాయికల్ పట్టణంలోనీ మేరు సంఘ భవనంలో టిబి ముక్త్ భారత్ అభియాన్ ,ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాప్ నిర్వహించారు.ఈ సందర్భంగా సమీ కృత వైద్య శిబిరాల్లో టీబి,హెచ్ఐవి, బీపీ,మధుమేహ తదితర పరీక్షలను నిర్వహించారు.క్షయ నివారణకు లక్షణాలు గల ప్రతి ఒక్కరు తేమడ,ఎక్స్ రే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.జిల్లాలోని అన్ని మండలాల్లో ఆరోగ్య ఉపకేంద్రాల వారిగా శిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి కస్తూరి సతీష్ కుమార్,హెచ్.ఈ.ఓ సాగర్ రావు, సూపర్వైజర్లు శ్రీనివాస్,ఉమారాణి,ఆరోగ్య కార్యకర్తలు,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వ్యాస రచన పోటీలు

**సూర్య మేడిపల్లి**



మేడిపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం రోజు ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వై రమేష్ బాబు మాట్లాడుతూ ప్రపంచంలో అధిక జనాభా వలన పర్యావరణ కాలుష్యం పెరుగుతుందని అన్నారు. అధిక కాలుష్యంతో ఓజోన్ పొర దెబ్బతింటుందని, మానవాళి మనుగడకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ అనిల్ రాజు, విశ్వప్రసాద్, సాయి కృష్ణ, రాంబాబు, రాజశేఖర్, నాగేశ్వరి లు విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్సీ ఎల్ రమణ.

**సూర్య జగిత్యాల**




జగిత్యాల నియోజకవర్గం లోని పలువురు లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ అందజేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొంది వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి కొరకు ఎమ్మెల్సీ కి అర్జీ చేసుకోగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ సీఎం సహాయనిది నుండి జగిత్యాల పట్టణానికి చెందిన చెట్టే గంగరాజు .24,000/–, సామల రిషిక.11,000/–, ఆరవెల్లి గ్రామానికి చెందిన మంద రాజవ్వకు .11,000/– మంజూరైన చెక్కులను జగిత్యాల ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరవెల్లి మాజీ సర్పంచ్ లక్ష్మణ్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అల్లాల ఆనంద్ రావు, వో ల్లెం మల్లేశం, వొళ్ళాల గంగాధర్, దయ్యాల మల్లారెడ్డి, కోరుకంటి రాము, కుడిక్యాల సర్వేశ్వర్,గంగిపెల్లి శేకర్,గాజుల శ్రీనివాస్, పెండెం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# గనుల్లో ప్రమాదాల నివారణకు రక్షణ చర్యలు తీసుకోండి

## - డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ(మైనింగ్) నాగేశ్వర్ రావు నామవరపు

**సూర్య-గోదావరిఖని:** సింగరేణి కాలరీస్ కు సంబంధించిన బొగ్గు గనుల్లో ప్రమాదాల నివారణకు మరిన్ని రక్షణ చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని దక్షిణ మధ్య జోన్ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్) నాగేశ్వర్ రావు నామవరపు, డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (ఎలక్ట్రికల్) రాజ్ కుమార్ అన్నారు. ఈ మేరకు గురువారం ఇక్కడి సింగరేణి ఇల్లందు గెస్ట్ హౌస్ లో రామగుండం ఏరియా-119 వ రక్షణ త్రైపాక్షిక సమీక్షా సమావేశం జరిగింది. ముందుగా అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి గని ప్రమాదాలలో మరణించిన వారి కోసం మౌనం పాటించారు. రక్షణ గురించి ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం ఏరియా సేఫ్టీ అధికారి సాయి ప్రసాద్ గత రక్షణ సమావేశ మినిట్స్ పై, ఆయా బొగ్గు గనుల్లో రక్షణ చర్యలు, ప్రమాదాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా




వివరించారు. అనంతరం యూనియన్ ప్రతినిధులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ లు, అన్ని గనుల మేనేజర్లు, రక్షణ అధికారులు రక్షణ పై చర్చించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు నామవరపు, రాజ్ కుమార్ బొగ్గు గనుల్లో తీసుకుంటున్న రక్షణ చర్యలపై చర్చించి, గనుల్లో ప్రమాదాల నియంత్రణకు సింగరేణి యాజమాన్యం తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. రక్షణతో కూడిన ఉత్పత్తి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్) ఎల్వి.సూర్యనారాయణ, సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్, డిడిఎంఎస్ (మెకానికల్) దిలీప్ కుమార్, డిడిఎంఎస్ (ఎలక్ట్రికల్) రాజీవ్ ఓంప్రకాష్ వర్మ, డిడిఎంఎస్ (మైనింగ్) కనకం ప్రేమ్ కుమార్, అనికేత్ సింగ్, ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్, రామగుండం రీజియన్ సేఫ్టీ జీఎం ఎస్.మధుసూధన్, రెస్క్యూ జీఎం కె.శ్రీనివాస్ రెడ్డి, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి నాయకులు మడ్డి ఎల్లయ్య, ఆయా గనుల అధికారులు పాల్గొని బొగ్గు గనుల పనితీరు, రక్షణపై తీసుకుంటున్న జాగ్రత్తల పై వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏరియా రక్షణ అధికారి సాయి ప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఎజెంట్స్ చిలుక శ్రీనివాస్, ఎల్.రమేష్, పివో రమేశ్, ఏరియా ఎస్ఓటు జియం ఆంజనేయ ప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలు

**సూర్య, వీణవంక**

గురు పౌర్ణమిని పురస్కరించుకొని గురువారం వీణవంక బిజెపి మండలం అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో వీణవంక మండల కేంద్రానికి వేద పండితులు బ్రహ్మశ్రీ గూడ జగదీశ్వర శర్మ ను సత్కరించి, ఆశీస్సులు ను తీసుకున్నారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ గురు పౌర్ణమి సందర్భంగా సాధువులు, స్వామీజీలు, గురువులు, సాంప్రదాయ సాంస్కృతిక కలల మాస్టర్లు, పాఠశాలలో పదవ పురస్కారాలు పొందిన ఉపాధ్యాయులను సత్కరించి వారి ఆశీర్వాదం తీసుకునే కార్యక్రమాలను భారతీయ జనతా పార్టీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తుందని తెలిపారు. అందులో భాగంగానే వీణవంక మండల కేంద్రానికి చెందిన గురువులు, వేద పండితులు గూడ జగదీశ్వరశర్మను మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను సత్కరించి, ఆశీస్సులు తీసుకోవడం జరిగిందని తెలిపారు. గురువు లేనిదే మానవ జీవితం వ్యర్థం లాంటిద"న్నారు. గురు పౌర్ణమి సందర్భంగా గురువులందరికి వందనాలు తెలియ జేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా కార్యదర్శి నరసింహారాజు, ఆదిరెడ్డి, హుజురాబాద్ మండల అధ్యక్షుడు తూర్పాటి రాజు, భాస్కర్, శ్రీనివాస్ యాదవ్, వెంకటేష్, వీరాస్వామి, స్వామి, అయితా రాంబాబు, నాగరాజు, రాజిరెడ్డి, వెంకట్ రెడ్డి, హరీష్, దామోదర్, కొండల్ రెడ్డి, అప్పని కొమురయ్య, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ట్రస్మా జిల్లా అధ్యక్షులు కోరెం సంజీవ రెడ్డికి డాక్టరేట్ ప్రధానం

**సూర్య, హుజురాబాద్:**

గత 35 సంవత్సరాలుగా విద్యారంగంలో విశేష సేవలు అందించినందుకు గాను యూకే కి చెందిన హెూప్ థియాటికల్ యూనివర్సిటీ అధికారులు హుజురాబాద్ పట్టణానికి చెందిన ట్రస్మా జిల్లా అధ్యక్షులు కోరెం సంజీవ రెడ్డికి బుధవారం రాత్రి హైదరాబాద్ లో డాక్టరేట్ పట్టాను అందించారు. టెట్రా స్కూల్ అధిపతిగా, ట్రస్మా జిల్లా అధ్యక్షులుగా విద్యారంగానికి విశేష సేవలు కోరెం సంజీవ రెడ్డి అందించిన దృష్ట్యా ఆయనకు విద్యారంగ సేవకు గుర్తింపుగా డాక్టరేట్ ప్రధానం చేశారు.



**- సంజీవ రెడ్డి ని అభినందించిన ట్రస్మా నాయకులు...**

మూడు దశాబ్దాలకు పైగా విద్యా రంగానికి విశేష సేవలు అందించిన సంజీవ రెడ్డికి డాక్టరేట్ రావడం పట్ల హుజురాబాద్ ట్రస్మా నాయకులు వకులాభరణం వెంకటేశ్వర్లు, పారెడ్డి రవీందర్ రెడ్డి, పరాంకుశం కిరణ్ కుమార్, బద్దుల రాజ్ కుమార్, మాడిశెట్టి ప్రసాద్, జార్జ్ విన్సెంట్, కామని రవీందర్, దాసరి కోటేశ్వర్, నారాయణ రెడ్డి, పిల్లల సతీష్, తిరుపతి, గోపాల్ తదితరులు అభినందించారు.

## నూతన ఎస్ ఐ కి సన్మానం

### - కాంగ్రెస్ మండల నాయకులు

**సూర్య, చిగురుమామిడి**



చిగురుమామిడి పోలీస్ స్టేషన్ పరిధిలో నూతన ఎస్ఐ గా ఆర్.సాయి కృష్ణ పదవీ బాధ్యతలు చేపట్టిన తదనంతరం బుధవారం మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండలం లో శాంతి భద్రతలకు పెద్దపీట వేస్తాం అని,సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తాం, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తాం అని. నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తాం, పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకుంటామని ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని వేస్తామని. గ్రామాలలో పనిచేయని సీసీ కెమెరాలు గ్రామస్తులు తో మాట్లాడి బాగుచేపిస్తామని గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత మండలని తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని,రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకుంటామని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. తరచుగా గ్రామాలను సందర్శిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల నాయకుల తో పాటు యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఠాకూర్ రాణా ప్రతాప్ సింగ్, టి ఎం ఆర్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి పిల్లి తిరుపతి, బోయిని వంశీకృష్ణ, కాశపాక శంకర్, బోయిని సురేష్, హరీష్ ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేట పాఠశాలను పరిశీలించిన డిఈఓ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను డీఈవో మాధవి పరిశీలించారు. మధ్యాహ్న భోజనశాలను పరిశీలించారు. ఉపాధ్యాయుల యొక్క టీచింగ్ డైరీస్ లెసన్ ప్లాన్లను కూడా పరిశీలించారు. 6 నుంచి 9వ తరగతి వరకు నిర్వహించిన బేస్ లైన్ టెస్ట్ ఫలితాలను పరిశీలించారు. తొందరగా ఆన్లైన్లో చేయాలని సూచించారు. డీఈవో వెంట ఎచ్ఎం రామకృష్ణారావు పాటు ఉపాధ్యాయులందరూ పాల్గొన్నారు.

## భాజన్న ను సన్మానించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



కోరుట్ల పట్టణంలోని అయిలాపూర్ రోడ్‌లో గల పెద్దమ్మ దేవాలయం ప్రకాశం రోడ్ ముదిరాజ్ సంఘం ఎన్నికలు ఇటీవల జరగగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన తుపాకుల భాజన్నను శాలువాతో సత్కరించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు. ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావుతో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముదిరాజ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాల దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



వర్షాకాల దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్ కుమార్ అన్నారు. కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామ పంచాయతీ తనిఖీలో భాగంగా పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. రొంపికుంట గ్రామవాసి కానుగంటి ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడాలపై పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కి చేసిన ఫిర్యాదు లో భాగంగా సంబంధిత స్థలంను పరిశీలించారు. గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా ఎటువంటి నిర్మాణ పనులు చేయరాదని హెచ్చరించడం జరిగింది. గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించారు. వర్షాకాల దృష్ట్యా సీజనల్ వ్యాధుల ప్రబలకుండా పారిశుద్ధ్య పనులను నిరంతరం సక్రమంగా చేయవలెనని గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఏ.మారుతి, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ ఎస్ కె ఆధ్వర్యంలో టూల్ కిట్ల పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామం మారుతీ నగర్ లో ఆర్ ఎస్ కె ఆపన్నహస్తం స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా గురువారం ఉచిత టూల్ కిట్ల పంపిణీ జరిగింది. 9వ ఉచిత కుట్టు మిషన్ శిక్షణ బ్యాచ్ రేండ్ల శారద కుమారస్వామి దంపతుల ఆధ్వర్యంలో టైలరింగ్ శిక్షణ కల్పించి కటింగ్ కు కావలసిన టూల్ కిట్టు కత్తెర, టేప్, చాక్స్ అందజేశారు. మహిళలు స్వయం సమృద్ధి సాధించే దిశగా అడుగు వేయాలని అభిప్రాయపడ్డారు. మరిన్ని కోర్సులను ప్రవేశ పెట్టేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రతి ఒక్క మహిళ ఆదాయం సమకూర్చుకునే విధంగా తన వంతుగా కృషి చేస్తానని రేండ్ల శారద కుమారస్వామి మహిళలకు హామీ ఇచ్చారు. వారికి మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

## సరస్వతి శిశు మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు

**సూర్య, కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిరంలో గురువారం రోజున గురుపూర్ణిమ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అధ్యాపకులు తెలుగు పండితులు పిస్సంశెట్టి భానుమూర్తి పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ గురుపూర్ణిమ యొక్క గొప్పదనాన్ని, గురుపూర్ణిమ యొక్క విశిష్టతను విద్యార్థులకు చెప్పడం జరిగింది.విద్య యొక్క విశిష్టతలో బాగంగా గురువు నేర్పే విద్యలో మానవీయ సంబంధాలు,కర్మ సిద్ధాంతాలు సంస్కృతి సాంప్రదాయాలు జ్ఞానం ఇవన్నీ నేర్పించడమే విద్య. ఆ విద్యను నేర్చుకునేవారు విద్యార్థులు అవుతారు అని అందుకే గురువుకు ఈ రోజున గౌరవ మర్యాదలతో సన్మానించుకోవడం జరుగుతుంది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి చెట్పల్లి శంకర్,ప్రబంధకారిని కోశాధికారి నీలిశ్రీనివాస్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపు వెంకటేష్,అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## సాయిరామ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలో గల శ్రీ సాయిరామ దేవాలయంలో గురు (వ్యాస) పౌర్ణమి సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సాయినాథుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తుల సౌకర్యం కొరకు ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావుతో పాటు ఆలయ కార్యనిర్వాహణాధికారి కే.కాంతరెడ్డి, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు,ఆలయ ధర్మకర్తలు అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ వికాసానికి విద్యే పునాది

## - వాణి నికేతన్ డిగ్రీ పీజీ కళాశాలలో ఫ్రెషర్స్ ఓరియంటేషన్ కార్యక్రమం

**సూర్య కొత్తపల్లి/ కరీంనగర్ రూరల్ .......**

వాణి నికేతన్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం ఓరియంటేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్‌పర్సన్ ఇలినాని దీపిక గారి ఆధ్వర్యంలో, విద్యార్థుల భవిష్యత్తు దిశగా మార్గనిర్దేశం చేయడమే లక్ష్యంగా ఏర్పాట్లు చేయబడ్డాయి. ప్రధాన అతిథిగా విచ్చేసిన డా. మనోహర్ చారి %- చీూా% నేషనల్ అవార్డు గ్రహీత %-% మాట్లాడుతూ, "విద్య ఒక శక్తిమంతమైన సాధనం. ఇది మనోవికాసానికి బలమైన ఆధారంగా ఉండి, సమాజంలోని అసమానతలను తొలగించేందుకు దోహదపడుతుంది," అని పేర్కొన్నారు. విద్యార్థులు తమకు తాముగా ఒక కార్యాచరణ ప్రణాళికను తయారు చేసుకుంటే, ఉన్నత లక్ష్యాలను చేరుకోవడం సాధ్యమని



చెప్పారు.కళాశాల డైరెక్టర్ శ్రీ జి. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, "డిగ్రీ స్థాయిలో విద్య సరిపోదు, వినయం, సంస్కారం, పట్టుదల వంటి విలువలూ అవసరం. వీటితోనే విద్యార్థి తన భవిష్యత్తును నిర్మించగలడు," అని సూచించారు. ప్రిన్సిపల్ శ్రీ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, "కృషితోనే నాస్తి దుర్భిక్షం. పట్టుదల, అంకితభావంతో ముందుకెళితే ఏ విజయానికైనా దారి ఉంటుంది," అని స్పష్టం చేశారు. వాణి నికేతన్ విద్యాసంస్థలు గత 50 సంవత్సరాలుగా విద్యారంగంలో అందిస్తున్న సేవలను గుర్తుచేస్తూ, విద్యార్థుల అభివృద్ధికి విద్యాసంస్థల పాత్రను వివరించారు. బీ.ఎడ్ కళాశాల ప్రిన్సిపల్ డా. ప్రశాంత్ మాట్లాడుతూ, "ప్రతి విద్యార్థి ఆర్థిక, సామాజిక, శారీరక, మానసిక క్రమశిక్షణను అలవర్చుకోవాలి. ఇవి ఉంటే మనోనిపుణుల అవసరం ఉండదు. మనోధైర్యాన్ని కోల్పోకండి. మీలోని సృజనాత్మకతను వెలికితీయండి," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ అధ్యాపకులు మోహన్ కృష్ణ, ప్రభాకర్ రెడ్డి, పరశురాములు, సుజాత, స్వప్న, సౌమ్య, తిరుపతి, %చీూా% ప్రోగ్రాం ఆఫీసర్ రమేష్, హరికృష్ణ, రవి, అలీ ఖాన్, కుమార్, నరసింగారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే, ఎన్ ఎస్ ఎస్ స్వయంసేవకులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది భారీగా హాజరయ్యారు.

## అమ్మకో మొక్క - పెంచాలి పక్కా

### - చందుర్తి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఖలీలుద్దీన్

### - పాఠశాలలో విద్యార్థులతో కలిసి మొక్కలు మొక్కలు నాటిన అటవీశాఖ అధికారులు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం గర్జనపల్లి ఉన్నత పాఠశాలలో సందర్భం ఏదైనా, స్థలం ఎక్కడున్నా ప్రతి ఒక్కరు అమ్మ కోసం ఒక మొక్క నాటాలని చందుర్తి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మహమ్మద్ ఖలీలుద్దీన్ అన్నారు. అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం వీర్నపల్లి మండలం గర్జనపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి అమ్మ పేరుతో ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ కోసం సందర్భం ఏదైనా గుర్తింపు గా మొక్కలు నాటాలన్నారు. విద్యార్థులతో కలిసి పాఠశాలలో వివిధ రకాల మొక్కలు నాటారు. విద్యార్థులు భవిష్యత్ తరాల సంక్షేమం కోసం ఇప్పటినుంచి విరివిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. నాటిన మొక్కల్ని సంరక్షించడం ప్రధాన భాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంగళ శ్రీనివాస్, గజన్, అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్, బీట్ ఆఫీసర్ వేణు, స్కూల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ రాకేష్ గౌడ్, ఉపాధ్యాయులు బలరాం, మంజుల, శ్రీనివాస్, కవిత విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాల నివారణ

### - వినియోగదారుల ప్రాణాల పరిరక్షణే లక్ష్యం

### - జగిత్యాల విద్యుత్ శాఖ డిఇ టెక్నికల్ సేఫ్టీ అధికారి గంగారాం

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



జిల్లాలో విద్యుత్ ప్రమాదాల నివారణ పై జగిత్యాల డిఇ టెక్నికల్ సేఫ్టీ ఆఫీసర్ గంగారాం పొలంబాట పట్టిన కర్షకులకు అవగాహన కల్పించారు.గురువారం జిల్లాలోని బీమారం మండలంలో పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు.డిఇ టెక్నికల్ సేఫ్టీ ఆఫీసర్ గంగారాం మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల నివారణ,వినియోగదారుల ప్రాణాల పరిరక్షణే లక్ష్యంగా పని చేయాలనే సంకల్పంతో పొలం బాట పట్టిన రైతులతో పాటుగా తాము అదే బాట ఎంచుకున్నామని స్పష్టం చేశారు. డిఇ, మన్నెగూడెం విద్యుత్ అధికారులు రైతులకు విద్యుత్ ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు.మోటార్లకు ఫైబర్ స్టార్టర్ బాక్సులు,కెపాసిటర్లను పెట్టుకోవాలని సూచించారు.తద్వారా విద్యుత్ ఆదా కావడంతో పాటు మోటార్ ఎక్కువ కాలం వస్తుందని వివరించారు.కెపాసిటర్ పెట్టి ప్రాక్టికల్ గా చూపించారు.విద్యుత్ సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే తక్షణమే పరిష్కరిస్తామని ఆయన రైతులకు హామీ ఇచ్చారు.డిఇ వెంట మన్నెగూడెం ఏఇ అశోక్,సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్,విద్యుత్ సిబ్బంది,గ్రామ పెద్దలు, రఘు,మనోజ్,రైతులు వినియోగదారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగులు, బుక్కులు అందచేత

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలం వెదురుగట్ట ప్రాథమిక పాఠశాల, హై స్కూల్ పిల్లలకు లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బాలాజీ నగర్ వారు స్కూల్ బ్యాగులు, హై స్కూల్ విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేసారు. ఈ కార్యక్రమానికి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి అధ్యక్షత వహించగా కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఏ రవీందర్ రెడ్డి,డాక్టర్ ఎల్ ఎన్ రెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మా వంతు సహాయంగా పేద పిల్లలకు నోట్ బుక్స్ బ్యాగ్స్ అందచేశామని, ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే కూడా సహాయం చేయడం జరుగుతుందని తెలిపారు. లయన్స్ క్లబ్ దశాబ్ది ఉత్సవంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామెర అశోక్ రెడ్డి, గౌడ వెంకన్న, అనిత, మహేష్, మధు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కార్మిక క్షేత్రంలో కరాటే ఛాంపియన్ కందుకూరి లహరి

**సూర్య సిరిసిల్ల టౌన్**




నేషనల్ జూనియర్ వుషూ ఛాంపియన్ షిప్ 2025 పోటీలలో సిరిసిల్ల పట్టణంలోని తారకరామనగర్ కు చెందిన కందుకూరి లహరి మూడవ స్థానంలో నిలిచి కాంస్య పథకాన్ని కైవసం చేసుకుంది.జూలై ఒకటవ తేదీ నుండి హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న నేషనల్ జూనియర్ వుషూ ఛాంపియన్ షిప్ 2025 పోటీలలో సిరిసిల్ల కార్మిక కుటుంబంలో జన్మించిన లహరి కోచ్ ఎం.డి. జావిద్ ఖాన్ ప్రోత్సలంతో కాంస్య పథకాన్ని గెలుపొందారు. గతంలో ఆదిలాబాద్,నిజామాబాద్ జిల్లాలో జరిగిన ఖేలో ఇండియా రాష్ట్రస్థాయి ఉమెన్స్ వూషూ లీగ్ లో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పథకాన్ని,కోయంబత్తూర్ లో జరిగిన సౌత్ జోన్ ఛాంపియన్ షిప్ పోటీలలో కాంస్య పథకాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా పలువురు లహరిని అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించాలని కోరారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన బీఆర్ ఎస్ నాయకుడు గ్యాజంగి భాస్కర్ తల్లి గ్యాజంగి శాంతమ్మ ఇటీవల మృతి చెందగా గురువారం కుటుంబ సభ్యులను పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పరామర్శించారు ఆయన తో పాటు మండల బి ఆర్ ఎస్ అధ్యక్షుడు బైరెడ్డి రాం రెడ్డి,మాజీ ఎం పి పి తానిపర్తి స్రవంతి మోహన్ రావు, నాయకులు కొత్తి రెడ్డి శాంత రెడ్డి, బోగిని సతీష్,కవ్వం పల్లి దుర్గయ్య, పెద్ది సమ్మయ్య, పొన్నాల అనిల్, ఉమా శంకర్, గ్యాజంగి శ్రీనివాస్, కోడూరి కైలాసం పాల్గొన్నారు.

## డైరెక్టర్( పా) ను మర్యాద పూర్వకంగా కలిసిన జీఎంలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ నూతన డైరెక్టర్ (పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్)గా పదవీ బాధ్యతలు స్వీకరించి మొదటిసారిగా రామగుండం రీజియన్ కు విచ్చేసిన గౌతమ్ పోట్రు ను రామగుండంలోని ఇల్లందు క్లబ్ నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వివిధ గనులు, విభాగాలకు సంబంధించి వివరాలు, ఏరియాలో నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను డైరెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎంలు బండి సత్యనారాయణ, ఏం.రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బిరుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గురు పూర్ణిమ వేడుకలు

**సూర్య, హుజురాబాద్:**



గురు పూర్ణిమ పండుగ సందర్భంగా గురువారం హుజురాబాద్ పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురుపౌర్ణిమ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గురు పౌర్ణిమను పురస్కరించుకొని షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. ఉదయం విఘ్నేశ్వర పూజ, అఖండ దీపారాధన, పుణ్యాహవచనం, పంచామృత స్నానం, అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ప్రత్యేక పూజలు అనంతరం భక్తులకు అన్నదాన వితరణ జరిగింది. సాయంత్రం ఉత్సవ విగ్రహాలతో ఊరేగింపుగా రథయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ వెంపటి సదానందం, ఇనుగాల సత్తిబాబు, వేద పండితులు వరుణ్ కుమార్, పలువురు ధర్మకర్తలు, భక్తులుపాల్గొన్నారు

## కోరా జాన్సన్ ఎ.ఎన్.సి. పాఠశాల లో ఘనంగా గురుపూర్ణిమ వేడుకలు

**సూర్య కరీంనగర్**




వ్యాసపూర్ణిమ ముగించుకొని కోర జాన్సన్ ,ఏఎన్సిలలో ఘనంగా గురుపూర్ణిమ సంబరాలు జరుపుకున్నారు. ఇందులో బాగంగా విద్యార్ధిని విద్యార్థులు గురువుల గొప్పతనాన్ని తెలిపే పాటలు నృత్యాలు ప్రదర్శించారు. ముందుగ పాటశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ,వంగల సంతోష్ రెడ్డి లు సరస్వతి అమ్మ వారి ముందు జ్యోతి ప్రజ్వలన చేసి ఉపాధ్యాయులందరికి చిరు సత్కా రం చేసారు.తధుపరి హరికృష్ణ మట్లాడుతు అన్నీ వృత్తులకంటె ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పధని వీరు చేసే సేవా విద్యార్థులని తీర్చి దిద్దే సమర్ధత ఒక్క ఉపాధ్యాయులకే ఉందనీ ఒక విద్యార్థి గొప్ప స్థాయిలో నిలబడ్డదానికీ చిన్ననాటి నుండీ ఎంతో మంది ఉపాధ్యాయులు మన ఎదుగుదలకి తోడ్పడతారని పెర్కొన్నారు.

## పద్మశాలి పురోహిత సంఘం ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



అఖిలభారత పద్మశాలి పురోహిత సంఘం ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. పురోహితుల ఆరాధ్య గురువు బూర్ల పాపయ్య శాస్త్రికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.సిరిసిల్ల శివానగర్ శివాలయంలో గురు పౌర్ణమి నీ పురస్కరించుకొని అఖిలభారత పద్మశాలి పురోహిత సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పురోహితుల ఆరాధ్య గురువు బూర్ల పాపయ్య శాస్త్రి చిత్రపటాని కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కోడూరి రామస్వామి పంతులు మాట్లాడుతూ బూర్ల పాపయ్య శాస్త్రి ఆశీస్సులతో తాము పౌరహిత్యం కొనసాగిస్తున్నామని తెలిపారు.

# నూతన డైరెక్టర్(పా)ను కలిసిన కార్మిక సంఘ నేతలు...పలు సమస్యలు విన్నపం

**- ఘనంగా సన్మానాలు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీకాలనీకి గురువారం వచ్చిన సింగరేణి నూతన డైరెక్టర్(పా) గౌతమ్ పోట్రు ను పలు కార్మిక సంఘ నేతలు గెస్ట్ హౌస్ లో కలిసి సమస్యలు విన్నవించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు ఎస్టేట్ ఆఫీసర్ కలవేన ఐలయ్య, అడిషినల్ మేనేజర్ కోల శ్రీనివాస్ గౌడ్, బెల్లం శ్రీనివాస్,దేవ శ్రీనివాస్,నల్లవేల్ల మహేందర్,పెద్ది స్వామి, ఆర్జీ-3 ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్, బెల్లం శ్రీనివాస్, ఎల్లంకి రామారావు, మడ్డి రాజ్ కుమార్ గౌడ్, సత్రం సమ్మయ్య, ఉయ్యాల కుమారస్వామి, తోట రవికుమార్, తేజావత్ సర్వన్, వెంకటరాజం, రామిళ్ల మనోహర్, గునిగంటి వెంకటస్వామి, ఎనగందుల సదానందం, తదితరులు పాల్గొన్నారు. సింగరేణి పాఠశాల సమస్యలను పరిష్కరించాలని టిబిజికెఎస్ యూనియన్ మిర్యాల రాజిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ యూనియన్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య, డిప్యూటీ జనరల్ సెక్రటరీ పింగిలి సంపత్ రెడ్డి, ఏరియాల ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్(ఆర్జీ-2), నాగెల్లి సాంబయ్య(ఆర్జీ-3), బడెతల సమ్మయ్య( భూపాలపల్లి), అధికార ప్రతినిధి పర్లపెల్లి రవి,నాయకులు దేవ శ్రీనివాస్, బోయినపల్లి శ్రీకాంత్ రావు, అన్వేష్ రెడ్డి, స్వామి, షరీఫ్, రవిశంకర్, శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ గౌడ్, పూజారి కిరణ్, రాము, తదితరులు పాల్గొన్నారు. సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఐఎన్టియుసి) ఆర్జీ-3 ఇంచార్జ్ శంకర్ యాదవ్, జనరల్ సెక్రటరీ బండ కిరణ్ రెడ్డి, జిల్లా జాయింట్ సెక్రెటరీ జాగరి రజిత యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఈసీ మెంబర్ గా బత్తిని పవిత్ర ఏకగ్రీవం

**- మహిళా ఈసి మెంబర్ ఎంపికతో జర్నలిస్టుల హర్షం**

**సూర్య, ధర్మపురి:**



జగిత్యాల జిల్లా టియుడబ్ల్యూజే (ఐజేయూ) ఈసీ మెంబర్ గా బత్తిని పవిత్రను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జగిత్యాల జిల్లా టియుడబ్ల్యూజే (ఐజేయూ) తృతీయ మహాసభలను పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కేంద్రంలోని సుమంగళి గార్డెన్ లో బుధవారం నిర్వహించిన మహాసభలో జిల్లాలోని పాత్రికేయులందరూ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అందులో భాగంగా ధర్మపురి పట్టణానికి చెందిన మహిళా జర్నలిస్ట్ బత్తిని పవిత్ర సంపత్ ను జిల్లా కార్యవర్గ సభ్యురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం తో జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. ధర్మపురి నియోజకవర్గంలోనే మొట్టమొదటిసారిగా ఒక మహిళా జర్నలిస్టుకు జిల్లా కార్యవర్గంలో చోటు దక్కడం మహిళా సాధికారతకు పెద్దపీట వేసిందని జర్నలిస్టులకు ఇది శుభ పరిణామంగా పలువురు జర్నలిస్టులు అభిప్రాయపడ్డారు. ధర్మపురి పట్టణానికి చెందిన మహిళా జర్నలిస్టు బత్తిని పవిత్ర సంపత్ కు జిల్లా కార్యవర్గంలో చోటు దక్కడంతో ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు జె. సురేందర్ కుమార్, ధర్మపురి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మధు మహదేవ్ శర్మలు అభినందించారు. ఈ సందర్భంగా తన గెలుపుకు సహకరించిన జర్నలిస్టులకు బత్తిని పవిత్ర సంపత్ లు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఒక మార్పు అభివృద్ధికి మలుపులో భాగంగా ప్లాస్టిక్ పైన కళాబృందాలచే అవగాహన కార్యక్రమం

**- మున్సిపల్ కమీషనర్ రవీందర్**

**సూర్య కోరుట్ల టౌన్.**

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వందరోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆధ్వర్యంలో కళాబృందాలచే తడి చెత్త,పొడి చెత్త,హానికరమైన చెత్త గురించి మరియు ప్లాస్టిక్ పైన పాట రూపంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ కళా బృందాల ద్వారా తడి చెత్త పొడి చెత్త హానికారమైన చెత్త గురించి ప్లాస్టిక్ గురించి అవగాహన కల్పించడం జరిగిందని. ప్రజలు ఇంటి నుంచి ఇచ్చే తడి చెత్త,పొడి చెత్త హానికరమైన చెత్తను వేరు వేరు చేసి మున్సిపల్ ఆటోలకు అందించాలని కోరినారు. రోడ్లమీద కానీ మురికి కాలువలో గాని ఎక్కడపడితే అక్కడ చెత్తను పారవేసినచో దోమలు,ఈగలు వ్యాప్తి చెంది ప్రజలు అనారోగ్యానికి గురవుతారు కావున చెత్త ఎక్కడపడితే అక్కడ వెయ్యరాదు పారేసినచో జరిమానా విధించబడును. ఇంటి చుట్టుపక్కల ఉన్న పరిసరాలని పరిశుభ్రంగా ఉంచుకోవాలి అలాగే కోరుట్ల పట్టణంలో ఉన్న వాణిజ్య సంస్థలందరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని కోరారు లేనియెడల జరిమానా విధించడంతోపాటు షాప్ సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్,మెప్మా సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది,ఆర్పిలు,మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.





## కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల నియోజకవర్గంలో తెలంగాణ ఉద్యమాన్ని పువ్వెత్తున ఎగిసిపడేలా ఉద్యమించిన మహా నేత కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి 65వ జన్మదిన వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా జరిపారు. సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీచౌక్ వద్ద కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకులు కోసి ఒకరికినొకరు తినిపించుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి టపాసులు పేల్చారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గంలో తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున నిలిపిన మహానేత మహేందర్ రెడ్డి అని పదవిలేకున్న ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తున్నాడని అన్నారు. నాలుగుసార్లు ఓటమిపాలైన మొక్కవోని ధైర్యంతో ప్రజాసేవ సిరిసిల్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో చేస్తున్నాడని అన్నారు. ఇలాంటి నాయకుడికి తెలంగాణ ప్రభుత్వం సముచిత స్థానం కల్పిస్తూ పదవిని కట్టబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య,కనుమనేని చక్రధర్ రెడ్డి,ఆకునూరి బాలరాజు,ఆడెపు చంద్రకళ,సూర దేవరాజు, కల్లూరి చందన,గోనె ఎల్లప్ప,బొప్ప దేవయ్య,కోడం అమర్నాథ్,గోలి వెంకటరమణ,మ్యాన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కేకే మహేందర్ రెడ్డికి గజమాలతో సత్కారం

**సూర్య సిరిసిల్ల టౌన్**



కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కె కె మహేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా సీనియర్ నాయకులు మాజీ పిసిసి కార్యదర్శి గడ్డం నర్సయ్య, జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బొప్ప దేవయ్యలు గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయురారోగ్యాలతో ఉన్నత పదవులు చేపట్టాలని ఆ భగవంతున్ని కోరారు.

## భక్తిశ్రద్ధలతో గురు పూర్ణిమ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



గురు పూర్ణిమ పండుగ సందర్భంగా గురువారం హుజురాబాద్ పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురుపౌర్ణిమ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గురు పౌర్ణిమను పురస్కరించుకొని షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. ఉదయం విగ్నేశ్వర పూజ, అఖండ దీపారాధన, పుణ్యాహవచనం, పంచామృత స్నానం, అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ప్రత్యేక పూజలు అనంతరం భక్తులకు అన్నదాన వితరణ జరిగింది. సాయంత్రం ఉత్సవ విగ్రహాలతో ఊరేగింపుగా రథయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ వెంపటి సదానందం, ఇనుగాల సత్తిబాబు, వేద పండితులు వరుణ్ కుమార్, పలువురు ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ తాత్కాలిక ఉద్యోగి సుదర్శన్ మృతి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని ప్రతాపవాడకు చెందిన రెవెన్యూ కార్యాలయ తాత్కాలిక మాజీ ఉద్యోగి బుర్ర సుదర్శన్ కోతుల దాడిలో గాయపడి చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వారి కథనం ప్రకారం... గత నెల రోజుల క్రితం సుదర్శన్ ను తన ఇంటి వద్ద కోతులు దాడి చేసి కుడి కాలును కరిచాయని, గాయం తీవ్రం కావడంతో హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో, వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో ఆయన చికిత్స పొందారు. పరిస్థితి విషమం కావడంతో వరంగల్ ఆసుపత్రిలో వెంటిలేటర్ పై చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. కోతుల దాడిలో గాయపడి చివరికి ప్రాణాలు పోగొట్టుకోవడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా హుజురాబాద్ పట్టణంలో కోతుల బెడద తీవ్రంగా ఉందని, అధికారులు కోతుల బెడద తప్పించడం కోసం దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు.

**- సుదర్శన్ మృతి పట్ల పలువురి సంతాపం....**

కోతుల దాడిలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన రెవిన్యూ కార్యాలయ తాత్కాలిక ఉద్యోగి బుర్ర సుదర్శన్ మూర్తి పట్ల హుజురాబాద్ తహశీల్దార్ కే. కనుకయ్య సంతాపం వ్యక్తం చేశారు. తహశీల్దార్ కనకయ్యతో పాటు నాయబ్ తహశీల్దార్ సందీప్, ఎండి. నవాజ్, ఆర్ఐ లు రంజిత్ రెడ్డి, శేఖర్, భాస్కర్, పలువురు రెవెన్యూ ఉద్యోగులు సంతాపం వ్యక్తం చేశారు. రెవిన్యూ ఉద్యోగులు మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.

## ఘనంగా గురుపౌర్ణమి ఉత్సవాలు

**సూర్య మంథని**



గురుపౌర్ణిమ పుణ్య తిథిని పురస్కరించుకొని ఆధ్యాత్మిక గురువులైన పురాణ శిఖమని, బ్రహ్మశ్రీ మారుపాక సత్యనారాయణ శర్మ,, బ్రహ్మశ్రీ కొల్లారపు వెంకటరాజం శర్మ లను ప్రముఖ క్రికెట్ కామెంటేటర్లు మహావాది సుధీర్, మహావాది విజయ్ లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సనాతన హైందవ సమాజంలో గురువుకు తల్లిదండ్రుల తర్వాత స్థానం దక్కిందక్కుతుందని, పూర్వ కాలంలో గురువులను శిష్యులు ప్రసన్నం చేసుకుని వారి నుంచి విద్యా బుద్ధులు నేర్చుకునే వారని, ఆశ్రమంలోనే ఆయనతోపాటు నివసించేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది రంగి నగేష్, రిటైర్డ్ ఇన్కమ్ టాక్స్ అధికారి గులుకోట మధుకర్, రిటైర్డ్ ఉపాధ్యాయుడు పల్లి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## జంగమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా శివశంకర్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

వీరశైవ జంగమ సమాజం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా మాణిక్యం శివశం కర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం శ్రీసీతారామా ంజనేయస్వామి దేవాలయంలో జరిగిన సమావేశంలో ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా నూతన అద్యక్షుడు శివశంకర్ మాట్లాడుతూ, తెలంగాణా రాష్ట్రంలో అతితక్కువ జనాభా కలిగిన సామాజిక వర్గాల్లో జంగమ సమాజం ఉందని, దీనివలన రాజకీయంగా, ఆర్థికంగా, వ్యాపార, ఉపాధిపరంగా అవకాశాలు తక్కువగా దక్కుతున్నాయన్నారు. ఈ పరిస్థితి నుండి బయటపడి రాజకీ యాలను శాసించి, ప్రభుత్వాల ద్వారా అభివృద్ధి ఫలాలను పొందేలా ఎదగు తామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం పూర్తిస్థాయి కమిటీని ప్రకటిం చారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉద్దండ నవీన్ కుమార్, కోశాధికారిగా పర్వతగిరి గురుమూర్తి, ఉపాధ్యక్షులుగా పొట్యాల శంకర్, ప్రచార కార్యదర్శిగా పత్తి పవన్, గౌరవాధ్యక్షులుగా భద్రన్న, కార్యవర్గ సభ్యులుగా శరత్, ప్రశాంత్ రాజు, ఉద్దండ రమేష్ కుమార్, మాణిక్యం సుధాకర్, శ్యాం భరత్, మునుగోటి పెంటయ్య, రాజేష్, నియమితులయ్యారు.



# భూ దందాలు భూ ఆక్రమణలు పైనే రసమయికి ధ్యాస

**-రసమయికి కండ్లకు పచ్చకామెర్లు -పత్రిక సమావేశంలో మానకొండూరు ఎమ్మెల్యే. సత్యనారాయణ**

**సూర్య - మానకొండూర్**

ప్రజలు రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే గుండ్లపల్లి నుండి పొత్తూరు వరకు ఎందుకు రోడ్డు నిర్మించలేదో ప్రజలకు రసమయి బాలకిషన్ ప్రజలకు వివరించాలని మానకొండూరు శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండలంలోని గంగిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే పత్రిక సమావేశంలో మాట్లాడారు. 8 లక్షల కోట్ల అప్పులు గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని రాష్ట్రాన్ని దివాల తీసి బీఆర్ఎస్ నాయకుల ఆస్తులు పెంచుకున్నారని ఎమ్మెల్యే సత్యనారాయణ బిఆర్ఎస్ నాయకుల పై మండిపడ్డారు. ప్రభుత్వం అప్పులు కట్టడానికి అప్పులు తేవాల్సిన పరిస్థితికి బీఆర్ఎస్ పార్టీ తీసుకొచ్చిందన్నారు.కాంట్రాక్టరుకు 100 కోట్ల బిల్లులు గత ప్రభుత్వంలో రసమయి బాలకిషన్ చెల్లించలేదన్నారు. కాంట్రాక్టర్లు ఏఎంసీ చైర్మన్లు, ఎంపీపీలు, సొసైటీల చైర్మన్లు దగ్గర డబ్బులు తీసుకొని పదులు కట్టబెట్టిన వ్యక్తి రసమయి అన్నారు. పాఠాలు చెప్పలేని బడిపంతులు రసమయి అని ఎద్దేవా చేశారు. తినబోతే తిండి లేదు కటిక పేద పేదరికంలో ఉన్నాను అని



చెప్పిన రసమయి అక్రమంగా ఆస్తులు కూడబెట్టుకొని వేల కోట్లు రసమయి సంపాదించుకొని తన పై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు.తను కాంట్రాక్టర్ వద్ద డబ్బులు తీసుకున్నట్లయితే నిరూపించి ప్రజాక్షేత్రంలో నిరూపించాలని దానికి ప్రజలే సమాధానం చెప్తారని చెప్పారు. కవ్వంపల్లి సత్యనారాయణ పై చేసిన అసత్యపు ఆరోపణలు నిరూపించకుంటే జైలు పాలవుతావని ఎమ్మెల్యే రసమయిని హెచ్చరించారు. గత పది సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేయని అభివృద్ధిని 18 నెలలో ఆర్థిక లోటు ఉన్నప్పటికీ ఒక్కొక్కటిగా పనులు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని అన్నారు. రసమయి స్థానికేతరుడని రసమయి బాలకిషన్ తలకిందుల వేలాడిన మరోసారి ఎమ్మెల్యే కాలేవని జోష్యం చెప్పారు.భూ దందాలు భూ ఆక్రమణలు, కమిషన్లు ఆస్తులు కూడకట్టుకోవడంపై రసమయి ధ్యాస పది సంవత్సరాలు కొనసాగిందన్నారు. పదేళ్లు కొనసాగించిన అరాచకంతోనే ప్రజలు ఛీ కొట్టి రసమయి బాలకిషన్ ను ఓడించారని విమర్శించారు.ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని ప్రజలకు పనికొచ్చే విషయాలు ఏమైనా ఉంటే సలహాలు ఇవ్వాలని వాటిని స్వీకరిస్తామన్నారు. కానీ నాలుక ఉంది కదా అని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే రసమయి జీవిత చరిత్ర, చీకటి దందాలు బయటకు తీసి ప్రజాక్షేత్రంలో ముందు పెడతానని హెచ్చరించారు. బాలకిషన్ నువ్వు ఒక్క పోస్టర్ అంటిస్తే మేము వంద పోస్టర్లలో చీకటి బాగోతాలను అంటిస్తామని ఒళ్ళు దగ్గర పెట్టుకుని ఉండాలన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి, డిసిసి ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ మద్రి ఓదెలు, రామిడి తిరుమల్ రెడ్డి, చలిగంటి సంపత్ ఎండి ఇర్ఫాన్, బుర్ర శ్రీధర్ గౌడ్, కనకం కుమార్, బొంగోని సునీల్ గౌడ్, చిరంజీవి, తదితరులు ఉన్నారు..

## ఘనంగా కేకే మహేందర్రెడ్డి జన్మదిన వేడుకలు

**- ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని**

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాల పెన్నులను పంపిణీ చేశారు కేక స్వీట్లు పంపిణీ చేశారు. అనంత రం విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భ ంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ మాట్లాడుతూ... కేకే మహేందర్ అన్న ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాము నాయక్, మండల ఉపాధ్యక్షులు పని శివరామకృష్ణ, సీనియర్ నాయకులు రాజు నాయక్, కాంతయ్య, శ్రీనివాస్, సంతోష్ నాయక్, ఏఎంసి డైరెక్టర్ చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షుడు రాకేష్ గౌడ్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు హరిలాల్ నాయక్, మదన్ నాయక్, బీసీ సెల్ అధ్యక్షుడు నందగిరి శ్రీనివాస్, విద్యార్థుల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా షిర్డీ సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం 05.00 గంటలకు నగర సంకీర్తన, 6.00 గంటలకు కాకడ హారతి, 6.30 గంటలకు గణపతి పూజ, రక్షాబంధనం, 07.00 గంటలకు శతఘటాభిషేకం, 9.00 గంటలకు అర్చన, తీర్థ ప్రసాద వితరణ, సర్వద ర్శనం, 10.30 గంటలకు శ్రీ సాయినాథుని సహస్ర నామార్చన, 11.45 గంటలకు మహా నివేదన, మధ్యాహ్నం 12.00 గంటలకు మధ్యాహ్న హారతి, 12.30 గంటలకు తీర్థ ప్రసాదం, మహా ప్రసాద వితరణ, సాయంత్రం 7.00 గంటలకు భజన, పల్లకి సేవ, 9.00 గంటలకు సేజ హారతి నిర్వహించారు. కీ.శే.కె.వి.విశ్వేశ్వరరావు-లవ కుమార్ కుటుంబ సభ్యులు, అడిషనల్ మేనేజర్ అనిల్ కుమార్-భాగ్యలక్ష్మి అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పూజారులు గోవర్ధనగిరి శ్యామసుం దరాచార్యులు, చైర్మన్ వనం రామచంద్ర రావు, వైస్ చైర్మన్ కాటం సత్యం, వర్కింగ్ చైర్మన్ గంట వెంకటరమణారెడ్డి, కార్యదర్శి ముప్పిడి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత

**-బిఆర్ఎస్ నాయకుని అదుపులోకి తీసుకోవడంతో....**

**-నిరసన వ్యక్తం చేసిన నాగేపల్లి గ్రామస్థులు**


**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ లోని రామగిరి పోలీస్ స్టేషన్ వద్ద గురువారం రాత్రి ఉద్రిక్తత చోటు చేసుకుంది. నాగేపల్లి కి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, బిఆర్ఎస్ నాయకు డు పూదరి సత్యనారాయణ గౌడ్ ను పోలీసులు అదుపులోకి తీసుకో వడం తో వివాదం చెలరేగింది. గ్రామంలో ఒక వాడలో జరుగుతున్న పంచాయితీ వద్ద స్థానిక ఎస్సై టి.శ్రీనివాస్ రావడంతో వివాదం చెలరేగినట్లు తెలిసింది. ఈ విషయంలో పూదరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నూతనంగా వచ్చిన ఎస్ఐ ఇష్టారాజ్యంగా తిట్టడంలోనే ఈ వివాదం చెలరేగిందని నాయకులు ఆరోపి ంచారు. మహిళలు, స్థానిక నాయకులు పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. పోలీసులు లాఠీఛార్జి చేశారు.

## ఇరిగేషన్ ఈ ఈ ని కలిసి వినతి పత్రం అందజేసిన రైతులు

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల గ్రామం రైతులు కొండాపూర్ గ్రామ శివారులో గల బురుకుంట చెరువు కట్ట మత్తడి మర మత్తులు చేయాలని గురువారం రైతులు ఇరిగేషన్ ఈ ఈ తాటిపల్లి శ్రీనివాస్ రావు గుప్తా ని కలిసి వినతి పత్రం అందజేశారు.కాగ తేదీ 08.07.2025 రోజున ఏఈ ఆధ్వర్యంలో బురుకుంట కట్ట తాత్కాలిక మరమత్తు చేయగా మత్తడి పై ఉన్న భూమిలో సబ్బణవేణి అంజయ్య చెరువు కట్టకు, మత్తడి కి మించి ఎత్తు మట్టి పోసినాడు అని అందువల్ల చెరువు కట్ట తెగిపోయే ఆస్కారం ఉంది అని అలాగే చెరువులో ఎలాంటి మట్టి పోయకుండా చర్యలు తీసుకోవాలని పోసిన మట్టిని తొలగించేటట్లు చర్యలు తీసుకోవాలని చెరువు కింద తమ పొలాలు, పశువులు ఉంటాయని ఎలాంటి నష్టం జరగక ముందే తగు చర్యలు తీసుకోవాలని మా రైతులందరికి న్యాయం చేయాలని కోరుతున్నమన్నారు. వినతి పత్రం అందచేసిన వారు రేగుల ఎల్లయ్య, దేవవ్వ, కేతమ్మ, లక్ష్మి, గంగమ్మ, మల్లేశం, ఎల్లవ్వ,సంఘ యాది,రైతులు పాల్గొన్నారు

## ఇసుక రీచ్ లో ఉపాధి కల్పించాలని రిలే నిరాహార దీక్ష ప్రారంభం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం కొండపాక మానేరు ఇసుక రీచ్ లో ఉపాధి కల్పించాలని కోరుతూ హిమ్మత్ నగర్ గ్రామస్థులు అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. కొండపాక మానేరు నుంచి రెండు రీచ్ ల ద్వారా ఇసుక తరలిస్తున్నారు. కాగా లారీలకు పరదాలు కట్టే పనులు కొండపాక గ్రామస్థులు చేస్తున్నారు. కాగ కొండపాక రెవెన్యూ పరిధిలో హిమ్మత్ నగర్ గ్రామం ఉంటుందని, మాకు సైతం పరదాలు కట్టి ఉపాధి పొందే పనులలో అవకాశం కల్పించాలని, గత కొద్ది రోజులుగా ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఎవరూ స్పందించడం లేదని గ్రామస్థులు గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి సమస్య పరిష్కరించాలని, లేనిచో అమరణ నిరాహార దీక్ష చేయడానికి సిద్ధమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గెల్లు మల్లయ్య యాదవ్, మారం తిరుపతి రెడ్డి, మ్యాక సమ్మయ్య, కొండాల్ రెడ్డి, నల్ల తిరుపతి రెడ్డి, లకోట రాజవీరు, భాస్కర్ రెడ్డి, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## యోగ మాస్టర్ కు సన్మానం..

**సూర్య గంభీరావుపేట**



గురు పౌర్ణమిని పురస్కరించుకొని గత కొంతకాలంగా కేజీ టు పీజీ విద్యా ప్రాంగణంలో యోగాను ఉచితంగా నేర్పిస్తున్న యోగా మాస్టర్ పెరిమెల్లి దేవయ్య ను మార్నింగ్ వాకర్ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్నింగ్ వాకర్ సభ్యులు రమేష్, డా. సత్యనారాయణ, డా. చింత చిరంజీవి మూడ రమేష్ దేవసాని కృష్ణ దోసల శ్రీనివాస్బాలరాజ్ నాగరాజ్ సుధాకర్ రాజారాం తదితరులు పాల్గొన్నారు.

## దుర్గా దేవాలయం ఆధ్వర్యంలో గోరింటాకు కార్యక్రమం

**సూర్య కోరుట్ల టౌన్**

దుర్గా దేవాలయం (కాలేజ్ గ్రౌండ్) వారి ఆధ్వర్యంలో గోరింటాకు కార్యక్రమం అంగరంగంగా జరుపుకున్న మహిళలు,భక్తులు ఈ కార్యక్రమంలో మమత మెటర్నటీ హాస్పిటల్ వైద్యురాలు మధుశ్రీ,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పెండెం గణేష్ పాల్గొన్నారు

## ఉరి వేసుకుని యువకుడి బలవన్మరణం..

**- నర్మాలలో విషాద ఛాయలు**

**- శోక సముద్రంలో కుటుంబం**

**సూర్యగంభీరావుపేట**



ఉద్యోగం రావడం లేదని తీవ్ర మనస్థాపానికి గురై ఓ యువకుడు గురువారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు పోలీసుల కథన ం ప్రకారం గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందినలోకం రాములు-మణెమ్మల కుమారుడు లోకం శ్రీకాంత్ (25) డిగ్రీ పూర్తి చేసి, హైదరాబాదులో ఉద్యోగం కొరకు సంవత్సరం నుండి కోచింగ్ తీసుకుంటూ పలు ఇంటర్వ్యూలకు ప్రయత్నించాడు. ఎక్కడ ఉద్యోగం దొరకకపోవడంతో గ్రామంలోని తన వ్యవసాయ పొలం వద్ద మామిడి చెట్టుకు ఉరివేసుకుని బలవన్మరణం చెందాడు. కష్టపడి పెంచి పై చదువులు చదివించి ఎదిగిన కుమారుడు ఆత్మహత్య చేసుకోవడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా రోధిస్తున్నారు. వారి రోదనలు అక్కడ ఉన్న వారిని కంటతడి పెట్టించాయి. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడి తల్లి మణేమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ ఐ రమాకాంత్ తెలిపారు.

# సమిష్టి కృషితో నిర్దేశించిన లక్ష్యాలను సాధించుకోవాలి

**- డైరెక్టర్(పా) గౌతమ్ పోట్రు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సమిష్టి కృషితో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని సింగరేణి సంస్థ డైరెక్టర్ (పర్సనల్, అడ్మినిస్ట్రేషన్, వెల్ఫేర్) గౌతమ్ పోట్రు అన్నారు. గురువారం రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో వారి పర్యటన సందర్భంగా జిఎం కార్యాలయం నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు తో పాటు వివిధ గనుల, విభాగాల అధిపతులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంబంధిత విభాగాధిపతులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రెండు




ఏరియాల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా, ఉద్యోగుల సంక్షేమం, రిటైర్మెంట్ బెనిఫిట్లు, కారుణ్య నియామకాలు, ఉద్యోగుల పదోన్నతులు, క్రమశిక్షణా చర్యలు, భూసేకరణ, తదితర వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాల సాధనకు కృషి చేయాలని, అందుకు కావలసిన చర్యలు చేపట్టాలని అన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధించుటకు తీసుకుంటున్న చర్యల వివరాలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు డైరెక్టర్ కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ఎస్వోటు జిఎంలు బండి సత్యనారాయణ, ఏం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సి.హెచ్.వెంకటరమణ, జంగేటి రాజశేఖర్, ప్రవీణ్ వి పాటింగ్, విభాగాధిపతులు బి.వి.సత్యనారాయణ, చంద్రశేఖర్, కాశీ విశ్వేశ్వర రావు, సుదర్శనం, రాజారెడ్డి, రాజేంద్ర కుమార్, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, రాజేశ్వరి, శ్రీహరి, మేఘన, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించిన డైరెక్టర్(పా)

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ డైరెక్టర్(పర్సనల్, అడ్మినిస్ట్రేషన్, వెల్ఫేర్) గౌతమ్ పోట్రు గురువారం అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించారు. ముందుగా ప్రాజెక్ట్ కార్యాలయంలో జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు తో పాటు ఇతర గని అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో లాంగ్ వాల్ గనికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గని ఆవరణలో మొక్కను నాటారు. తదుపరి భూగర్భ గని లోకి వెళ్లి బొగ్గు ఉత్పత్తి చేస్తున్న



యంత్రాల పని తీరును, భద్రత కోసం తీసుకుంటున్న చర్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా భద్రతతో కూడిన ఉత్పత్తి సాధించేందుకు తగిన ప్రణాళికలను రూపొందించుకోవాలని, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ పర్యటనలో ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ఎస్వోటు జీఎం బండి సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్ధన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రఘురాం, మేనేజర్ సునీల్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ఉద్యోగులు యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించాలి

**- ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో ఉద్యోగులు యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి, సమష్టి కృషితో ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. గురువారం ఓసీపీ-2 ఉపరితలగనిలోని ఎస్అండ్ డి విభాగం నందు బి.ఇ.ఎం.ఎల్. కంపెనీ నుండి సుమారు రూ.4.91 కోట్ల వ్యయంతో కొనుగోలు చేసిన 6.5 క్యూబిక్ మీటర్ల సామర్థ్యం గల షావెల్ యంత్రాన్ని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త యంత్రాలను కొనుగోలు చేయడం కొరకు అనుమతులను మంజూరు చేసిన సంస్థ ఉన్నతాధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. సంబంధిత ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ, సమష్టి కృషితో, భద్రత తో కూడిన ఉత్పత్తి సాధించుకోవాలని, యంత్రంలో అమర్చిన రక్షణ పరికరాలు అవసరమైనప్పుడు తప్పకుండా వినియోగించి ప్రమాదాలు నివారించాలని కోరారు. యంత్ర మరమ్మతులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు, భద్రతా నియమాలు పాటించడం లో అలసత్వం వహించవద్దని తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తున్న ఓసీపీ-2 మున్ముందు కూడా ఇదే ఒరవడిని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు కె. సంపత్, కోట రవీందర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.హెచ్.వెంకటరమణ, ప్రాజెక్ట్ ఇంజనీర్ చంద్రశేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, పిట్ కార్యదర్శి రామిండ్ల మనోహర్, బిఇఎంఎల్ ప్రతినిధి శర్మ ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# జిల్లా జర్నలిస్ట్ ప్రతినిధులకు గణ సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలంలోని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజెయు) అనుబంధ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(టియు డబ్ల్యూజె) యూనియన్ పెద్దపల్లి



జిల్లా ఎన్నికైన జిల్లా జర్నలిస్ట్ ప్రతినిధులకు గురువారం రామగిరి మండల జర్నలిస్టులు గణ సన్మానం చేశారు. జిల్లా యూనియన్ ఉపాధ్యక్షునిగా పొన్నం శ్రీనివాస్ గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి గా జ్యోతుల జెఆర్ ప్రవీణ్, జిల్లా కార్యవర్గసభ్యులుగా చింతం కిరణ్, మల్యాల రమేష్ లు ఇటీవల పెద్దపల్లి లో జరిగిన యూనియన్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జర్నలిస్టులు పిడీరావు, నల్లూరి లింగయ్య, చింతం రమేష్, కాపర్తి వెంకటేష్, చిలుక సురేష్, పోలు మధుకర్, సూత్రం శ్రీధర్, జికే రాజు, సిద్దం ప్రదీప్, దాసరి భరత్, కాపర్తి అభిలాష్, గాజు రఘుపతి, ఇంద్ల అవినాష్, మల్యాల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆపిల్ కిడ్స్ పాఠశాలలో ఘనంగా గోరింటాకు ఉత్సవాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండల కేంద్రంలో గల ఆపిల్ కిడ్స్ పాఠశాలలో ఆషాఢ మాసం సందర్భంగా గోరింటాకు ఉత్సవాలను పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ ఉత్సవాలకు అధిక



సంఖ్యలో మహిళలు విచ్చేసి వారి యొక్క చిన్నారులకు గోరింటాకు పెట్టి ఎంతగానో ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో అనంతరం పాఠశాల కరస్పాండెంట్ చదువు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గోరింటాకు ప్రత్యేకత గురించి మహిళలకు, విద్యార్థి, విద్యార్థులకు ప్రాముఖ్యతను వివరించారు. ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకున్నట్లయితే మనిషి శరీరంలోని వేడిని తీసివేయడం, వర్షాకాలంలో వచ్చేటువంటి వ్యాధులను నివారిస్తుందని తెలిపారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజమణి, భూలక్ష్మి, గౌతమి, జేబా, ప్రియాంక, నాగరాణి, రాణి, గీత, పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

**- ఎఫ్ఎస్వో పద్మ లత, రంజిత్ కుమార్**

**సూర్య, వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం కేంద్రంలో అల్మాస్ పూర్ బీట్ పరిధిలో వన మహోత్సవం సందర్భంగా ఎఫ్ఎస్వో పద్మ లత, రంజిత్ కుమార్, అధ్వర్యంలో గురువారం ఇన్చార్జ్ తహశీల్దార్ ముక్తార్ పాషా, ఏఎంసీ చైర్మన్లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాము నాయక్ , కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పని శివరామకృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ చంద్రమౌళి, కాంగ్రెస్ నాయకులు రాజు నాయక్, ప్రకాష్, కాంతయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంతోష్ నాయక్, గొల్లపల్లి, వీర్నపల్లి, అల్మాస్పూర్ అటవీ సెక్షన్ అధికారులు సక్కారామ్,సతీష్ శ్రీకాంత్, కిరణ్, బేస్ క్యాంపు సిబ్బంది, ఉన్నారు.



# ఘనంగా కేకే మహేందర్రెడ్డి జన్మదిన వేడుకలు

**- కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షులు బుచ్చగారి రాకేష్ గౌడ్**

**సూర్య, వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలోని ప్రభుత్వం పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షులు బుచ్చగారి రాకేష్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి జన్మదిన వేడుకలను పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. బుచ్చగారి రాకేష్ గౌడ్ పార్టీ కార్యకర్తలతో కలిసి విద్యార్థులకు పుస్తకాలు పిల్లలను అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షులు బుచ్చగారి రాకేష్ గౌడ్ మాట్లాడుతూ మహేందర్ అన్న సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు గజల్ నాయక్ ఉపాధ్యాయ బృందం బృందం విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేజ్ వీల్స్ ట్రాక్టర్లతో రోడ్ల పై తిరిగితే జరిమానా.

**సూర్య, ఓదెల**

ఓదెల మండలంలోని గ్రామాలలో రోడ్లపై కేజ్ వీల్స్ ట్రాక్టర్లు తిరిగితే జరిమానా తో పాటు కేసులు నమోదు చేస్తామని పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ హెచ్చరించారు. ఓదెల మండలంలోని మడక గ్రామానికి చెందిన ఆముదాల తుకారం , కనగర్తి గ్రామ కు చెందిన కొట్టే దినేష్ వాళ్ల యొక్క కేజీ వీల్ ట్రాక్టర్ తో రోడ్డుపై వెళుతుండగా అదుపులోకి తీసుకున్నామని అదుపులో తీసుకున్న కేజీ వీల్ ట్రాక్టర్ ను తాసిల్దార్ కార్యాలయానికి తరలించడంతో తహసిల్దార్ ధీరజ్ కుమార్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మొదటిసారి తప్పుగా 5000 రూపాయల జరిమానా విధించారని తెలిపారు.రోడ్ల పై తిరిగే కేజీ వీల్స్ ట్రాక్టర్ వాడకం నిషేధించడం జరిగిందని కేజ్ వీల్స్ ట్రాక్టర్ ఓనర్స్ కు సూచించారు. కేజ్ వీల్స్ ట్రాక్టర్లతో రోడ్ల పై తిరగడం ద్వారా రోడ్లు శాశ్వతంగా చెడిపోతున్నాయని, గుంతలు అధికంగా ఏర్పడటం వల్ల ప్రమాదాలు సైతం జరుగుతున్నాయని వివరించారు, గ్రామాలలో రోడ్ల పై కేజీ వీల్స్ ట్రాక్టర్ లు తిరుగుతూ కనబడితే మొదటిసారి 5000 రూపాయలు, రెండవసారి 10,000 రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని, మూడవసారి దొరికిన వారికి 20 వేల రూపాయల జరిమానా విధించడంతో పాటు సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి కేజీ వీల్ ట్రాక్టర్ ను సీజ్ చేస్తామని తెలిపారు. ఈ విషయంలో ట్రాక్టర్ డ్రైవర్లు సహకరించాలని చెప్పినారు. ట్రాక్టర్ డ్రైవర్లు కేజీ వీల్స్ కు పట్టీలు వేయించుకోవాలని తెలియజేశారు. ఎవరైనా కేజీ వీల్స్ ట్రాక్టర్లు రోడ్ల పై రోడ్లపై తిరుగుతే సమాచారం ఉంటే వెంటనే పోత్కపల్లి ఎస్ఐ నెంబర్ 8712656514 కు సమాచారం అందించాలని సూచించారు.